డిజిటల్ న్యూస్ పేపర్ మంగళవారం 22, అక్టోబర్ 2024

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

## డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 2,31,936

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1న ప్రారంభమైన మన
మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న
మా అభిమాన పాఠకుల
అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్
మార్తి సుబ్రమణ్యం
సంపాదక సారథ్యంలో





బోడెపూడి సుబ్బారావు (BSR)
సారథ్యంలో



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ మంగళవారం 22, అక్టోబర్ 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం





## పోలీసుల సంక్షేమానికి
# ఏడాదికి రూ.20 కోట్లు

- విశ్రాంతి అనేది లేకుండా ప్రజల రక్షణ కోసం నిత్యం కష్టపడే వాళ్లు పోలీసులు
- ఏపీ పోలీస్ అంటే ఒక బ్రాండ్... నక్సలిజాన్ని, ఫ్యాక్షనిజాన్ని, రౌడీయిజాన్ని అణిచివేసిన చరిత్ర ఉంది.
- మళ్లీ పోలీసు శాఖను బలోపేతం చేస్తాం.. నాలుగు నెలల్లో రూ.100 కోట్లు ఇచ్చాం.
- రూ.12 కోట్లతో తన ఇంటికి కంచె వేసుకున్న గత సిఎం....ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ కోసం రూ. 10 కోట్లు ఇవ్వలేదు.
- సర్వేరాళ్లకు రూ. 700 కోట్లు ఖర్చు చేసిన గత సిఎం... సీసీటీవీ కెమెరాల నిర్వహణకు కోసం రూ. 10 కోట్లు కూడా విడుదల చెయ్యలేదు
- గత ప్రభుత్వం పోలీసు శాఖలోనే రూ. 763 కోట్లు బిల్లులు పెండింగ్ పెట్టింది.
- రానున్న రోజుల్లో 6100 కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేస్తాం...సాకేంతికంగా సౌకర్యాలు కల్పిస్తాం
- పోలీసు అమరవీరుల సంస్మరణ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**విజయవాడ,మహానాడు:**
పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం విజయవాడ, ఇందిరాగాంధీ మున్సిపల్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబాలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు వదిలిన పోలీసుల త్యాగాలను స్మరించుకుంటూ ఏటా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు.
1959, అక్టోబర్ 21వ తేదీన భారత్–చైనా సరిహద్దు లఢక్ లోయలో భారతదేశ పోలీస్ బృందంపై చైనా ఆకస్మిక దాడి చేసిందన్నారు. తక్కువ సిబ్బంది ఉన్నా.. ప్రాణాలు పోతాయని తెలిసినా లెక్కచేయకుండా తిరుగుబాటు చేశారన్నారు. ఆ సంఘటనలో పదిమంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారన్నారన్నారు. అలాంటి మిగతా.. 3లో

## మహిళ జీవితాల్లో
# బాబు ‘దీపం’






- మహిళలకు సీఎం దీపావళి కానుక!
- ‘దీపం’ పథకం అమలుకు ఓ సర్కారు నిర్ణయం
- ఉచితంగా వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీకి శ్రీకారం
- ఏడాదికి రూ. 2,684 కోట్ల ఖర్చు
- అర్హులకు 31వ తేదీ నుంచి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు
- మహిళా సంక్షేమానికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడి

**అమరావతి, మహానాడు:**
రాష్ట్రంలో మహిళలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దీపావళి కానుక ప్రకటించారు. సీఎం మరో సంక్షేమ పథకానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే అయిదు సంతకాలతో మేనిఫెస్టో హామీలను, అన్న క్యాంటీన్ ల వంటి కార్యక్రమాలను అమల్లోకి తెచ్చిన కూటమి ప్రభుత్వం... ఇప్పుడు సూపర్ సిక్స్ పథకాల అమలు మొదలు పెట్టింది. ఇందులో భాగంగా ఈ నెల 31వ తేదీ నుంచి దీపావళి సందర్భంగా దీపం పథకాన్ని మహిళలకు అందించనుంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో దీపం పథకం ఒకటి. తాము అధికారంలోకి వస్తే దీపం పథకం కింద ప్రతి మహిళలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. దీనిలో భాగంగా దీపం పథకాన్ని దీపావళి సందర్భంగా ప్రారంభించనున్నారు.

మహిళా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, దీపావళి నుంచి సూపర్ సిక్స్ కార్యక్రమాల్లో భాగమైన దీపం పథకం అమలు గొప్ప ముందడుగు అని సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. దీపం పథకంతో ఈ దీపావళి పండుగ ఇళ్లల్లో వెలుగులు తెస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంపై వెలగపూడి సచివాలయంలో సోమవారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఆ శాఖ అధికారులు, చమురు సంస్థలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత పెట్రోలియం కార్పొరేషన్, హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ ప్రతినిధులతో సీఎం సమీక్షించారు. దీపం పథకం అమలు, విధివిధానాలపై సమీక్ష జరిపారు. ఆర్థిక సమస్యలు ఉన్నా....పేదలకు మేలు చేసే సంక్షేమ పథకాలు విషయంలో ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు.

రాష్ట్రంలో అర్హులైన మహిళలందరికీ పారదర్శక విధానంలో ఈ ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తామని సీఎం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్పిజి గ్యాస్ కనెక్షన్ కలిగి, అర్హతగల ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని వర్తింప చేయాలని అన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమం అమలులో భాగంగా ప్రతి నాలుగు నెలల వ్యవధిలో ఎప్పుడైనా ఆయా లబ్దిదారు ఒక ఉచిత గ్యాస్ సిలిండర్ పొందే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఉచిత గ్యాస్ సిలిండర్ కోసం ఈనెల 24 నుండి బుకింగ్ చేసుకునే ఏర్పాట్లు చేయాలని ఈనెల 31వ తేదీ నుండి గ్యాస్ సిలిండర్ల పంపిణీని ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

గ్యాస్ సిలిండర్ తీసుకున్న లబ్దిదారులకు రెండు రోజుల్లో వారి బ్యాంకు ఖాతాల్లో గ్యాస్ సబ్సిడీని జమ చేయాలని, ఆ విధంగా ప్రణాళిక సిద్దం చేయాలని సీఎం ఆదేశించారు. మహిళలకు ఇంటి ఖర్చులు తగ్గించాలనే ఆలోచనతో ఉమ్మడి రాష్ట్రంలో దీపం పథకం తెచ్చామని... .ఇప్పుడు మళ్లీ మూడు గ్యాస్ సిలిండర్ల ద్వారా వారికి ఎంతోమేలు మిగతా.. 2లో




## జగన్.. నీటిశుద్ధి ఫిల్టర్ బెడ్లను మార్చిన పాపాన పోలేదు

8లో

- దేశంలోని పోలీస్ వ్యవస్థకు తెలంగాణ పోలీస్ ఆదర్శం
- జీతం కోసమే పోలీసులు ఉద్యోగాలు చేయడం లేదు
- భీత్కరించుకునేలా మన పనులు ఉండొద్దు
- పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి



# క్రిమినల్స్‌తో ఫ్రెండ్లీ పోలీస్ ఉండొద్దు

**హైదరాబాద్,మహానాడు:**
విధి నిర్వహణలో అమరులైన పోలీసులందరికి తెలంగాణ తరపున నివాళి అర్పిస్తున్నా. దేశంలోని 140 కోట్ల ప్రజలు గుండెలపై చేయి వేసుకొని నిద్ర పోతున్నారంటే దానికి కారణం పోలీసులు. ఏ రాష్ట్రమైనా అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లాలంటే శాంతి భద్రతలు అత్యంత కీలకం. శాంతిభద్రతలు లేని ప్రాంతంలో పెట్టుబడులు రావు.

తెలంగాణలో పోలీసులు అవసరమైతే తమ ప్రాణాలైనా వదులుతున్నారు. కానీ శాంతి భద్రతల్లో మాత్రం వైఫల్యం చెందకుండా కాపాడుతున్నారు. వారికి అభినందనలు. అమరులైన పోలీసుల కుటుంబాలను ప్రభుత్వాలు ఆదుకుంటాయనే విశ్వాసాన్ని ఈ కార్యక్రమం ద్వారా మిగతా.. 2లో



## తిరుమల కొండపై మరోసారి
# హెలికాప్టర్ కలకలం

- అది మిలటరీ హెలికాప్టరేనట

**తిరుపతి,మహానాడు:**
తిరుమల శ్రీవారి కొండపై మరోసారి హెలికాప్టర్ చెక్కలు కొట్టడం కలకలం రేపింది, ఉదయం స్వామి వారి స్వామివారి ఆలయ గోపురానికి దగ్గరగా హెలికాప్టర్ వెళ్ళింది, కొందరు భక్తులు గమనించి తమ మొబైల్‌లో రికార్డు చేశారు.

మరికొందరు భక్తులు టీటీడీ విజిలెన్స్ సిబ్బందికి ఫిర్యాదు చేశారు. హెలికాప్టర్ ఎక్కడి నుంచి వచ్చిందో అధికారులు ఆరాతీస్తు న్నారు. తిరుమల కొండపై సోమవారం ఉదయం హెలికాప్టర్ వెళ్లడం కలకలం రేపుతోంది. శ్రీవారి ఆలయం పరిసర ప్రాంతాలను నో ఫ్లైజోన్‌గా ప్రకటించారు. కానీ తరచుగా తిరుమల కొండమీదుగా మిగతా.. 2లో



ముఖ్యమంత్రి చంద్రబాబు ట్రాక్టర్లు ద్వారా ఉచితంగా ఇసుక తవ్వుకునే అవకాశం ఇవ్వడంతో ఇసుక ర్యాంపుల వద్ద పరిస్థితి...





06

అతిసార బాధితులకు అండగా ఉంటాం



07

రాష్ట్రాలతో కాదు... దేశాలతోనే మాకు పోటీ!



07

పేదల స్థలాలపై వైసీపీ నేతల కన్ను!



## ‘స్కిల్ సెన్సస్’కి
# సాయం అందించండి

- కేంద్ర మంత్రి, సెంట్రల్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ అధికారులతో మంత్రి భేటీ
- మంత్రి లోకేష్ స్పెషల్ ప్రెజెంటేషన్
- అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తామన్న కేంద్రం

**న్యూఢిల్లీ, మహానాడు:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ ప్రణాళికలు, దేశంలోనే మొదటిసారిగా జరుగుతున్న స్కిల్ సెన్సస్‌కి సహకారం అందించాలని కేంద్ర మంత్రి, సెంట్రల్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ అధికారులను ఏపీ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. ఢిల్లీలోని కౌశల్ భవన్‌లో స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ శాఖ కేంద్రమంత్రి జయంత్ చౌదరి, సెక్రటరీ అతుల్ కుమార్ తివారీ, నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సీఈవో వేద్ మణి తివారీలతో ఏపీ మంత్రి నారా లోకేష్, ఉన్నతాధికారులు భేటీ మిగతా.. 2లో




# పవన్ కల్యాణ్‌కు సిటీ సివిల్ కోర్టు సమన్లు

**హైదరాబాద్,మహానాడు:**
తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు హైదరాబాద్‌లోని సిటీ సివిల్ కోర్టు సమన్లు జారీ చేసింది. తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారంలో ఈ సమన్లు జారీ చేసింది. లడ్డూ నాణ్యతపై పవన్ చేసిన వ్యాఖ్యలతో హిందూ భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయంటూ, రామారావు అనే న్యాయవాది పిటిషన్ వేశారు.

ఆధారాలు లేకుండా లడ్డూ నాణ్యతపై వ్యాఖ్యలు చేశారని తన పిటిషన్‌లో రామారావు పేర్కొన్నారు. మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా గ్యాగ్ ఆర్డర్ ఇవ్వాలని కోర్టును కోరారు. ఈ పిటిషన్ ను విచారించిన కోర్టు పవన్ కు సమన్లు జారీ చేసింది. నవంబర్ 22న కోర్టు విచారణకు వ్యక్తిగతంగా హాజరు కావాలని సమన్లలో పేర్కొంది.




## కరెంట్ చార్జీలు పెంచేందుకు
# రేవంత్ కుట్ర

- ప్రజలపై భారీగా విద్యుత్ బిల్లుల పేరుతో భారం
- విద్యుత్ ఛార్జీలను పెంచితే అది రాష్ట్ర ప్రగతికి గొడ్డలి పెట్టు
- విద్యుత్‌ను మేము కేవలం వ్యాపార వస్తువుగా చూడలేదు
- రైతులకు ఉచిత విద్యుత్ అందించాం
- కేన్స్ సహా కొన్ని పరిశ్రమలు వేరే రాష్ట్రాలకు తరలిపోయాయి
- అడ్డగోలుగా ఛార్జీలు పెంచుతామంటే అంగీకరించవద్దని ఈఆర్సీ ఛైర్మన్‌ను కోరాం.
- జీవో 29 అనేది ఓపెన్ కోటాను కూడా రిజర్వ్ చేసేలా ఉంది
- జీవో 29 విషయంలో పిల్లల తరపున టాప్ లాయర్‌ను పెట్టి కొట్లాడుతాం
- రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి బండి సంజయ్ రహస్య స్నేహితుడు
- తెలంగాణ భవన్‌లో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, మహానాడు:**
ప్రజలపై భారీగా విద్యుత్ బిల్లుల పేరుతో భారం మోపనున్నట్లు మాకు సమాచారం అందింది. విద్యుత్ ఛార్జీలు పెంచాలంటూ 9 ప్రతిపాదనలు ఏవైతే మిగతా.. 2లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ||మంగళవారం 22, అక్టోబర్ 2024||

### గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌పై
## జోక్యం చేసుకోం!
◆ సుప్రీంకోర్టు స్పష్టం




న్యూఢిల్లీ,మహానాడు:
తెలంగాణ గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌పై జోక్యం చేసుకునేందుకు, మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. హైకోర్టు తన మధ్యంతర ఉత్తర్వుల్లో అన్ని అంశాలూ స్పష్టంగా చెప్పిందని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. అభ్యర్థులు పరీక్షా కేంద్రాల్లో ఉన్నప్పుడు జోక్యం చేసుకోవడం సరికాదని పేర్కొంది. ఫలితాల విడుదలకు ముందే తుది విచారణ ముగించాలని హైకోర్టుకు సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తీర్పు వచ్చే వరకు పరీక్షలు వాయిదా వేయాలని కోరారు. జీవో 55నే అమలు చేయాలని కోరినా సీఎం పట్టించుకోవడం లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు.

# కరెంట్ చార్జీలు పెంచేందుకు రేవంత్ కుట్ర

మొదటి పేజీ తరువాయి..
డిస్కంలు చేశాయో వాటిని విరమించుకోవాలని ఎలక్ట్రిసిటి రెగ్యులేషన్ కమిటీ ఛైర్మన్ ని కలిసి కోరాం. ఇళ్లలో వాడుకునే కరెంట్ కు సంబంధించి నెలకు రూ. 300 యూనిట్లు దాటితే ఫిక్స్ ఛార్జీలు, 10 రూపాయల నుంచి ఏకంగా రూ. 50 పెంచాలని ప్రతిపాదన చేశారు.

ఇది అతి ప్రమాదకరమైన ప్రతిపాదన. ఈ ఒక్క నిర్ణయం మొత్తం ప్రజల ఆర్థిక పరిస్థితి ఇబ్బందుల్లోకి నెడుతుంది. సామాన్యుల గృహాలకు సంబంధించి బలంగా, భారీగా విద్యుత్ బిల్లుల భారం పడుతుంది. పరిశ్రమల అన్నింటినీ ఒకే కేటగిరీ అనే ప్రతిపాదన చేస్తున్నారు. ఇది చాలా అసంబద్ధమైన, సిల్లీ ఆలోచన. పరిశ్రమలకు తీవ్ర అన్యాయం చేసే నిర్ణయం. దేశంలో ఎప్పుడూ లేని విధంగా ఇలాంటి పిచ్చి ఆలోచన చేస్తున్నారు.

పరిశ్రమలన్నింటికీ ఒకే టారిఫ్ చేసే విధంగా చేయటమంటే, అది రాష్ట్ర ప్రగతికి గొడ్డలి పెట్టుగా మారుతుంది. ఇప్పటికే రాష్ట్రంలో పారిశ్రామిక రంగం మందగమనంలో ఉంది. ఫాక్స్ కాన్ సంస్థ కూడా తమ విస్తరణకు సంబంధించి వాళ్లు ఏమీ చెప్పటం లేదు. మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రా అంటున్నారు. కానీ మన తెలంగాణ పేరు చెప్పటం లేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కేన్స్ సహా కొన్ని పరిశ్రమలు వేరే రాష్ట్రాలకు తరలిపోయాయి.

ప్రభుత్వ అసంబద్ధమైన నిర్ణయాల కారణంగానే ఇలాంటి పరిస్థితి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం మోటార్లకు మీటర్లు పెట్టాలన్న అంశానికి సంబంధించి కూడా ఈ ప్రభుత్వం ఏమీ చెప్పటం లేదు. విద్యుత్ సరఫరా విషయంలో ఇప్పటికే ప్రజలు విసిగిపోయి ఉన్నారు.కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు కూడా డిస్కంలు ఛార్జీలు పెంచాలని ప్రతిపాదించాయి. ట్రూ అప్ ఛార్జీలు 12 వందల కోట్లు కావాలంటే అప్పుడు కేసీఆర్ మేమే భరిస్తామని ప్రజల మీద ఆ భారం పడనియలేదు.

విద్యుత్‌ను మేము కేవలం వ్యాపార వస్తువుగా చూడలేదు. అది సామాన్యుడి జీవితంలో దైనందిక అవసరమని భావించాం. అందుకే మేము రాష్ట్రంలో ఉచిత విద్యుత్‌నురైతులకు అందించాం. 24 గంటల కరెంట్ ఇచ్చాం. నాయి బ్రహ్మణులు, రజకులకు ఫ్రీ కరెంట్, దళితులకు ఉచిత కరెంట్ ఇచ్చే ప్రయత్నం చేశాం. రాష్ట్రం ఏర్పడిన నాడు 7 వేల మెగావాట్ల సామర్థ్యం ఉంటే దాన్ని 24 వేల మెగావాట్లకు తీసుకెళ్లాం.

విద్యుత్ ఛార్జీలను పెంచితే అది రాష్ట్ర ప్రగతికి గొడ్డలి పెట్టుగా మారుతుంది., విద్యుత్ ఛార్జీల పెంపు అనేది రాష్ట్ర అభివృద్ధి అంశంతో ముడిపడి ఉన్నది. సిరిసిల్లలో పవర్ లూమ్ పరిశ్రమ, కాటేదాన్ లో పరిశ్రమలకు 50 శాతం సబ్సిడీ ఇచ్చాం. ఈ ప్రతిపాదనలతో వారికి సబ్సిడీ లేకుండా పోతుంది. అడ్డగోలుగా ఛార్జీలు పెంచుతామంటే అంగీకరించవద్దని ఈఆర్సీ ఛైర్మన్ ను కోరాం. ఈ నెల 23 నాడు పబ్లిక్ హియరింగ్‌లో పాల్గొనాలని ఈఆర్సీ ఛైర్మన్ కోరారు.

ప్రజలకు అవగాహన కల్పించేందుకు రెండు రోజుల ముందే ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళున్నాం.ప్రభుత్వ ఆనాలోచిత నిర్ణయాలకు వ్యతిరేకంగా ఈ 23న హియరింగ్స్‌లో మా వాదనలు వినిపిస్తాం. అశోక్ నగర్ వెళ్లకుండా నన్ను అడ్డుకుంటే పిల్లలు తెలంగాణ భవన్ కు వచ్చి కలిశారు. వారు కోరటంతో మేమే కపిల్ సిబాల్ లాంటి లాయర్ ను పెట్టి సుప్రీంకోర్టులో కేసు వేశాం. శుక్రవారమే విచారణ జరుగుతుందని భావించాం. కానీ సోమవారం విచారణకు తీసుకున్నారు.

సుప్రీంకోర్టు మేము లేవనెత్తిన ఏ అంశాన్ని వ్యతిరేకించలేదు. జీవో 29 పై తీర్పు వచ్చే వరకు రిజల్ట్స్ ఇవ్వవద్దని తెలిపింది. అదే విధంగా పిటిషన్ ను వేగంగా విచారణ జరపాలని కోరింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూసీ రిజర్వేషన్లకు అనుగుణంగా మేము జీవో నంబర్ 55 ను తీసుకొచ్చాం. ఓపెన్ కోటాలో కూడా మెరిట్ ప్రకారం అందరికీ అవకాశం కల్పించాం.

జీవో 29 అనేది ఓపెన్ కోటాను కూడా రిజర్వ్ చేసేలా ఉంది. ఫిబ్రవరి నుంచే మేము ఇది అన్యాయమైన జీవో అని చెబుతూనే ఉన్నాం.

మా పార్టీ నాయకులు హరీష్ రావు, దాసోజు శ్రవణ్, ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్‌లు దీనిపై వ్యతిరేకంగా మాట్లాడారు. గ్రూప్ వన్‌కు మెయిన్స్ పరీక్ష రాసే పిల్లలకు ప్రశాంతమైన వాతావారణం లేకుండా చేశారు. ఈ ప్రభుత్వం వాళ్లను బతకనివ్వకుండా ఎగ్జామ్‌కు వారం రోజుల ముందు ఇబ్బందులు పెట్టింది. కోర్టు కేసు తేలేదాక మేము విద్యార్థులకు అండగా ఉంటాం. ఆ విద్యార్థులు అడిగింది ఏముంది? వాళ్ల డిమాండ్లను ఎందుకు పరిష్కరించలేదు?

జీవో నంబర్ 29 రాజ్యాంగ విరుద్ధమని చెప్పటం తప్పా? లోకల్స్‌కు 95 శాతం రిజర్వేషన్లను కేసీఆర్ తెచ్చారు. కానీ దాంట్లో నాన్ లోకల్స్ వచ్చేలా కుట్రలు చేస్తున్నారని విద్యార్థులు చెబుతున్నారు. తెలుగు అకాడమీ ప్రామాణికం కాదని చెబితే ఎట్ల అని ప్రశ్నిస్తున్నారు. ఈ అన్ని అంశాలు తేలే వరకు ఎగ్జామ్స్ రీ షెడ్యూల్ చేయమంటే ప్రభుత్వానికి ఎందుకంత ఈగో?

రేవంత్ రెడ్డి తన చర్య ద్వారా బలహీన వర్గాల పై ఉన్న వ్యతిరేకతను చాటుకున్నారు. జీవో 29 ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్ల ను పెద్ద తీసే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణే తరులకు కూడా ఈ ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రయోజనాలు కల్పించే కుట్ర చేస్తోంది.ఎగ్జామ్ విషయంలో ప్రభుత్వం మూరంగా, మొండిగా పోయింది.జీవో 29 విషయంలో పిల్లల తరఫున టాప్ లాయర్ ను పెట్టి కొట్లాడుతాం.

మా మీద తప్పుడు ప్రచారం చేసి ఆ పిల్లలను నమ్మించి వారి వల్లనే మీరు గద్దెనెక్కారు. జీవో 29 మాత్రమే కాదు.. జీవో 48 విద్యార్థులు, గ్రూప్ 4 ఉద్యోగులు కూడా అండగా ఉండాలని కోరారు. వారి కోసం కూడా మేము కోర్టులో పోరాడుతాం. ప్రభుత్వమన్నప్పుడు బేషజాలకు పోవద్దు, కిరీటం పడిపోయిందని భావించవద్దు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన రిజర్వేషన్లకు తూట్లు పొడవటమంటే అంతకన్నా దుర్మార్గమైన నిర్ణయం మరొకటి లేదు.

నేను జర్నలిస్ట్ లను అవమానించానంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. జర్నలిస్ట్ లకు పెద్ద ఎత్తున రాజకీయ అవకాశాలు కల్పించిందే బీఆర్ఎస్ పార్టీ. తెలంగాణ ఉద్యమంలో యాజమాన్యాలు వ్యతిరేకంగా ఉన్నప్పటికీ జర్నలిస్ట్‌లు తెలంగాణ కోసం ఎంతో కష్టపడ్డారు. వారంటే బీఆర్ఎస్ కు ఎంతో గౌరవముంది. జర్నలిస్ట్ లను నేను అవమానించాను అని అంటే అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నా.

మా కళ్ల ముందే మూసీ పేరుతో ఇంత పెద్ద కుంభకోణం జరుగుతుంటే ప్రశ్నించ వద్దా? మూసీ విషయంలో మాకన్నా ఎక్కువ పోరాడాల్సిన బాధ్యత మీడియాదే. వానాకాలం రైతు భరోసాకు పైసలు లేవు కానీ మూసీలో రూ. లక్షా 50 వేల కోట్లు పోయటానికి డబ్బులున్నాయా? అటు పైన దామగుండంలో, ఇటు కింద అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ కి అనుమతులిచ్చి మూసీని సంపుతావ్. మళ్లీ మూసీ పునరుజ్జీవనం అంటే ఎలా నమ్మేది?

ఇంత పెద్ద కుంభకోణం జరుగుతుంటే నేను మాట్లాడవద్దా? ముఖ్యమంత్రి సొంతూరులో ఇద్దరు మహిళా జర్నలిస్ట్‌లపై దాడి జరిగితే ఎందుకు జర్నలిస్ట్‌లు మాట్లాడలేదు. ఉస్మానియాలో ఒక జర్నలిస్ట్ పై, శంకర్ అనే జర్నలిస్ట్ పై దాడి జరిగితే ఎందుకు జర్నలిస్ట్ సంఘాలు మాట్లాడలేదు? జర్నలిస్ట్‌లు అంటే నాకు గతంలోనూ ఇప్పుడు ఎంతో గౌరవముంది. భవిష్యత్ లోనూ అలాగే ఉంటుంది.

మూసీ లూటీని కవరప్ చేసేందుకు ప్రభుత్వం నానా తంటాలు పడుతోంది. మూసీ విషయంలో ఎలాంటి లూటీ జరిగిన మేము పోరాటం చేస్తూనే ఉంటాం. రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి బండి సంజయ్ రహస్య స్నేహితుడు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని మంత్రులు కూల్చేస్తారంటూ బండి సంజయ్ బాధపడిపోతాడు. పొంగులేటి ఇంటి మీద రైడ్ జరిగి 20 రోజులైనా ఎవరూ మాట్లాడారు. కర్ణాటకలో మా ఎమ్మెల్యేలను బీజేపీ కొనుగోలు చేస్తుందని సిద్దిరామయ్య అంటాడు. ఇక్కడ మాత్రం కాంగ్రెస్, బీజేపీ రహస్య స్నేహం కొనసాగుతుంది.

కర్ణాటకలో అంత పెద్ద వాల్మీకి స్కాం తెలంగాణ కాంగ్రెస్ పెద్ద నేతల హస్తం ఉంటే ఇప్పటి వరకు ఎందుక ఒక్క అరెస్ట్ జరగలేదు. అమృత్ స్కాం లో సీఎం బావమరిదికి కాంట్రాక్ట్ ఇచ్చి అవినీతి చేస్తున్నారని నేను కేంద్రమంత్రికి లేఖ రాసిన ఇప్పటికీ స్పందించలేదు. ఎవరికీ ఎవరు దోస్తులో ప్రజలకు అన్ని తెలుసు. అవసరమై నప్పుడు అన్ని బయటపడుతాయి.

బీఆర్ఎస్ ఉన్నప్పుడు ఒక్క మత ఘర్షణల సంఘటన కూడా జరగలేదు. ముత్యాలమ్మ గుడి సంఘటనపై నేను ఖండిస్తేలా అండ్ ఆర్డర్ ఇష్యూ అని నా మీద సైబర్ క్రైమ్ వాళ్లు ట్విట్టర్ కు ఫిర్యాదు చేశారు. మత ఘర్షణల సంఘటన పై కూడా మేము ఖండన చెప్పవద్దా? ఈ ముఖ్యమంత్రికి చేతనైతే శాంతి భద్రతలను కాపాడాలి. కానీ మా సోషల్ మీడియాను ఏదో చేయాలని ప్రయత్నించటం అరాచకం.

బీఆర్ఎస్ ఒక్క ఉద్యోగం ఇవ్వలేదంటూ ముఖ్యమంత్రి చెప్పటం సిగ్గుచేటు. మేము లక్షా 60 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చింది వాస్తవం కాదా? వాళ్లకు మీ ప్రభుత్వ జీతాలు ఇస్తున్నది నిజం కాదా? ముఖ్యమంత్రికి ఇన్ని అబద్దాలు మాట్లాడేందుకు సిగ్గు కూడా లేదా? కాంగ్రెస్ వచ్చాక 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెబుతున్నాడు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలను తన ఖాతాలో వేసుకొని తప్పుడు ప్రచారం చేసుకుంటున్నాడు.

60 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు, పరీక్షలు ఎప్పుడూ నిర్వహించారో చెప్పాలి. గతేడాది అక్టోబర్‌లో అశోక్ నగర్‌కు వచ్చి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు అంటూ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి విద్యార్థులకు నమ్మబలికారు. దాదాపు ఏడాది పూర్తైంది. రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చినందుకు అశోక్ నగర్‌కు రావాలి. విద్యార్థులు వాళ్లకు సన్మానం చేస్తారు. గతంలో రాహుల్ గాంధీ అశోక్ నగర్ కు వెళితే సెక్యూరిటీ ఇచ్చి మేము పంపించాం. కానీ మమ్మల్ని అరెస్ట్ చేస్తున్నారు.

ప్రజాపాలన అంటూనే అరెస్ట్ చేస్తున్నారు. వాళ్లకు మా పాలనకు అది తేడా. పోలీసు అమరులకు నివాళులు అర్పించే..

# క్రిమినల్స్‌తో ఫ్రెండ్లీ పోలీస్ ఉండొద్దు

మొదటి పేజీ తరువాయి..
కల్గిస్తున్నాం. అమరులైన పోలీసులకు నివాళులర్పించడం ద్వారా స్ఫూర్తిని నింపుతున్నాం.

కె ఎస్ వ్యాస్, పరదేశి నాయుడు, ఉమేష్ చంద్ర , కృష్ణ ప్రసాద్ లాంటి వందలాది మంది పోలీసు అధికారులు అమరులై శాంతి భద్రతలను కాపాడటంలో స్ఫూర్తిగా నిలిచారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడటంలో అమరులైన పోలీసులకు రాష్ట్రం ఘనమైన నివాళులు అర్పిస్తోంది.

నేరగాళ్లు ఇప్పుడు సరికొత్త పద్దతుల్లో వస్తున్నారు. ఎస్ఐబీ, గ్రేహౌండ్స్ లాంటి సంస్థలను ఏర్పాటు చేసి మన రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలబడింది. దేశంలోని పోలీస్ వ్యవస్థకు తెలంగాణ పోలీస్ ఆదర్శంగా నిలబడింది..

సమాజంలో వచ్చే మార్పులను పోలీసులు నిశితంగా గమనించాలి. సైబర్ క్రైమ్స్‌లో చదువుకున్న వారే ఎక్కువగా మోసం చేస్తున్నారు.. క్షణికమైన వాటి కోసం సైబర్ క్రైమ్స్ వలలో పడుతున్నారు. సైబర్ క్రైమ్స్ కట్టడిలో తెలంగాణ పోలీసుల కృషి ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అభినందించారు.

పంజాబ్‌లో యువత డ్రగ్స్‌కు బానిస అయ్యారు. ఆ రాష్ట్రం విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటోంది. తెలంగాణలో గత పదేళ్లలో గంజాయి, హెరాయిన్ , కొకైన్ లాంటి డ్రగ్స్ వినియోగం బాగా పెరిగింది. పక్క రాష్ట్రాల నుంచి గంజాయిని రాష్ట్రంలోకి తీసుకువస్తున్నారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరోను ఏర్పాటు చేసి డ్రగ్స్‌ను నియంత్రించడానికి ప్రయత్నిస్తున్నాం.

నార్కోటిక్ బ్యూరోకు కావాల్సిన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుంది. డ్రగ్స్ నియంత్రణకు పోలీసు శాఖ తీవ్ర కృషి చేస్తోంది. హైదరాబాద్ లో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. ట్రాఫిక్ నియంత్రణ లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను ఉపయోగించాలి. భావోద్వేగం, ఉన్మాదంతో కొందరు మందిరంపై దాడి చేయడం ద్వారా అలజడులు సృష్టిస్తున్నారు.

తెలంగాణ ప్రజలు తెలివైన వారు..ఇలాంటి వాటి పైన అప్రమత్తంగా ఉండాలి. ముత్యాలమ్మ గుడి లో సంఘటన ఆందోళనకరం. వెంటనే నేరానికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయడం ద్వారా ఎవరినీ ఉపేక్షించమనే సంకేతాలను పోలీసులు ఇచ్చారు. నేరాలకు పాల్పడేవారిని తామే శిక్షించాలనికొందరు ప్రయత్నిస్తున్నారు. నేరాలకు పాల్పడే వారిని శిక్షించడానికి పోలీసులు సిద్ధంగా ఉన్నారు. మొహర్రం, బక్రీద్, క్రిస్మస్, వినాయక చవితి, హనుమాన్ జయంతి వంటి ఉత్సవాల సమయంలో మౌలిక సదుపాయాలు లేకపోయినా పోలీసులు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

జీతంకోసమే పోలీసులు ఉద్యోగాలు చేయడం లేదు.. శాంతిభద్రతలు తమ బాధ్యతగా భావించి పని చేస్తున్నారు. ఇటీవల జరిగిన పోలీస్ నియామకంలో ఉన్నత విద్య అభ్యసించిన వారు కానిస్టేబుల్, ఎస్.ఐ లుగా చేరారు.గొప్ప లక్ష్యం కోసం యువత పోలీస్ జాబ్స్ లో చేరుతున్నారు.

శాంతిభద్రతలు కాపాడటంలో పోలీసుల కృషిని ప్రజలు గుర్తించాలి. క్రిమినల్స్ తో ఫ్రెండ్లీ పోలీస్ ఉండొద్దు.. కఠినంగా ఉండాలి.. బాధితులతో ఫ్రెండ్లీగా ఉండాలి. పోలీసులు ఆత్మగౌరవంతో తలెత్తుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ని 50 ఎకరాల్లో ప్రారంభించబోతున్నాం.

విద్యతో పాటు స్పోర్ట్స్, గేమ్స్ ను ఇందులో ప్రవేశపెడతాం. పోలీసు పిల్లల భవిష్యత్తు కు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది. ఒక్క శాతం కూడా తప్పు జరగకుండా పోలీసులు సమన్వయంతో వ్యవహారించాలి. పోలీసులు సహనం కోల్పోకుండా ఓపికతో పనిచేయాలి. విధి నిర్వాహణ లో అమరులైన వారి కుటుంబాలకు పరిహారాన్ని పెంచుతున్నాం.

సీనియర్ ఐపిఎస్ అధికారి రాజీవ్ రతన్ చనిపోతే ఆయన కుమారుడికి నిబంధనలు సడలించి గ్రేడ్ టు మున్సిపల్ కమిషనర్ గా అవకాశం ఇచ్చాం. పోలీసులపై నాకు ప్రత్యేక అభిమానం ఉంది. ఆత్మగౌరవంతో బతుకుదాం. పోలీసులు గొప్పగా మాట్లాడుకునేలా పని చేయాలి. ఛీత్కరించుకునేలా మన పనులు ఉండొద్దు.

ఉన్నతాధికారులు పోలీస్ సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించాలి. పోలీసుల గౌరవాన్ని పెంచేలా చర్యలు ఉండాలి.. ఇతరులకు ఖాకీలు ఆదర్శంగా ఉండాలి.

# అందరికీ ఇల్లు మా బాధ్యత

- ఆవాస్ యోజన ఇది ఒక గేమ్ ఛేంజర్
- నూతన యాప్ ద్వారా గృహ లబ్ధిదారుల ఎంపిక
- మోదీ, చంద్రబాబు విజనరీ లీడర్లు
- విలేకరుల సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

గుంటూరు, మహానాడు:
2024 - 25 నాటికి 2.95 కోట్ల ఇళ్ళ నిర్మాణమే లక్ష్యం. ఇప్పటికీ 2.66 కోట్ల ఇల నిర్మాణాలు దేశవ్యాప్తంగా పూర్తయ్యాయి. మిగిలిన 29 లక్షల ఇల నిర్మాణాలను కూడా డిసెంబర్ కల్లా పూర్తి చేస్తాం. వచ్చేయడాదిలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద రెండు కోట్ల ఎల్లనిర్మాణాలను పూర్తి చేయబోతున్నాం. దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాల్లో 31.73 లక్షల ఇళ్లు కేటాయించగా ఎందుకుగాను రూ 5,620 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గుంటూరులోని ఐటీసీ వెల్ కమ్ హోటల్లో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథితో కలిసి విలేకరుల సమావేశంలో పెమ్మసాని మాట్లాడారు. పీఎం ఆవాస్ యోజన-గ్రామీణ పథకం కింద మంజూరైన రెండు కోట్ల గృహాలకు సంబంధించి లబ్ధిదారులను గుర్తించేందుకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ ప్లస్ యాప్ ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆవిష్కరించారని తెలిపారు. టెక్నాలజీ ద్వారా అర్హులకు మాత్రమే లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోబోతున్నామని చెప్పారు. యాప్ పై అధికారులకు అవగాహన కల్పిస్తామని, గత ఐదేళ్లలో నిలిచిపోయిన గృహాలను పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తామని తెలిపారు.

విజనరీ లీడర్లు మోదీ, విజనరీ లీడర్, మై పొలికల్ గాడ్ ఫాదర్ చంద్రబాబు అని డాక్టర్ పెమ్మసాని అన్నారు. అందరికీ ఇళు అనేది కేవలం నినాదంగానే ఉండిపోకుండా, నిజం చేసేలా ప్రధాన మంత్రి గ్రామీణ యోజన పథకం ద్వారా వారు ప్రణాళికలు రూపొందిస్తున్నారని తెలిపారు. గుంటూరులో ఇన్నర్ రింగ్ నిర్మాణానికి సంబంధించి బాధితులకు నష్ట పరిహారం, ప్రత్మామ్నాయ మార్గాలు చూపించాల్సి ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు పనుల వివరాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని, అన్నీ కొలిక్కి వచ్చాక వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. వర్షాల కారణంగా రోడ్ల నిర్మాణం, మరమ్మతులు ఆలస్యమవుతుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, రూరల్ డెవలప్మెంట్ కేంద్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శైలేష్ కుమార్ సింగ్, కలెక్టర్ నాగలక్ష్మి, ఐఏఎస్ అధికారులు అజయ్ జైన్ శ్రీనివాసన్, తదితరులు పాల్గొన్నారు.






## ‘స్కిల్ సెన్సస్’కి సాయం అందించండి

మొదటి పేజీ తరువాయి..
అయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో చేపట్టనున్న స్కిల్ సెన్సస్‌పై మంత్రి లోకేష్ స్పెషల్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. స్కిల్ సెన్సస్ లక్ష్యం, ఎలా చేపడుతున్నారని కేంద్రమంత్రి ఆరా తీశారు. స్కిల్ సెన్సస్ పైలెట్ ప్రాజెక్టు పూర్తి కాగానే గుర్తించిన లోటుపాట్లు సరిచేసి రాష్ట్ర వ్యాప్తంగా చేపడతామని లోకేష్ వివరించారు.

కూటమి ప్రభుత్వం ఐదేళ్లలో లక్షలాది ఉద్యోగాల కల్పనే ప్రధాన లక్ష్యంగా స్కిల్ డెవలప్మెంట్, స్కిల్ సెన్సస్ చేపట్టిందని మంత్రి తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ లక్ష్యం చేరుకునేందుకు కేంద్ర ప్రభుత్వం, నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, మంత్రిత్వశాఖల నుంచి ఏపీకి ఏమేం కావాలో వివరిస్తూ ఓ లేఖను మంత్రి నారా లోకేష్ అందజేశారు.

### మంత్రి లోకేష్ కోరిన సంస్థలు, సహకారం ఇదీ..

- విజనరీ లీడర్ చంద్రబాబు నాయకత్వంలో నైపుణ్యం గల మానవ వనరులను రాష్ట్రం నుంచి అందించే లక్ష్యంగా పనిచేస్తున్నామని, దీని కోసం స్కిల్ డెవలప్మెంట్ కేంద్ర సంస్థలు ఏపీలో ఏర్పాటు చేయాలి
- పబ్లిక్- ప్రైవేటు పార్టనర్ షిప్ మోడల్‌లో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్కిల్స్ అమరావతిలో నెలకొల్పాలి
- వారణాసి, హైదరాబాద్ లలో విజయవంతంగా నడుస్తున్న మాదిరిగానే స్కిల్ ఇండియా ఇంటర్నేషన్ సెంటర్ ఇన్ అమరావతి కావాలి
- గతంలోనే విశాఖపట్నంలో ఏడు ఎకరాలు కేటాయింపు జరిగిన చోట నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేయాలి
- మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యూయలరీ, అమరావతిలో నిర్మాణ రంగం, కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ, చేనేత-హస్తకళలు, విశాఖలో ఫార్మా లాబ్స్, నెల్లూరు, తిరుపతిలో ఎలక్ట్రానిక్ సిస్టమ్ డిజైన్ మ్యానుఫ్యాక్చరింగ్ సెంటర్స్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాలు నెలకొల్పేందుకు స్కిల్ కౌన్సిల్ సహకారం అందించాలి
- పీఎంకేవీవై (ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన) కేటాయింపులు జరగాలి
- నేషనల్ స్కిల్ డెలవప్మెంట్ వెబ్ సైట్లతో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ అనుసంధానం చేయాలి
- గిరిజనుల నైపుణ్య శిక్షణ కేంద్రాలు నెలకొల్పేందుకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలి
- ఢిల్లీ కౌశల్ భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్య శాఖల మంత్రి నారా లోకేష్‌తోపాటు పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, డైరెక్టర్ విజయరామరాజు, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ, సీఈవో గణేష్ కుమార్, ఈడీ దినేష్‌కుమార్ పాల్గొన్నారు.

## తిరుమల కొండపై మరోసారి హెలికాప్టర్ కలకలం

మొదటి పేజీ తరువాయి..
విమానాలు, హెలికాప్టర్లు చక్కర్లు కొడుతున్నాయి. ఈ హెలికాప్టర్ ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్తుందనే విషయాలపై టీటీడీ అధికారులు ఆరా తీస్తున్నారు.

నో ఫ్లై జోన్‌గా ఉన్న తిరుమల కొండపై హెలికాప్టర్ ఎలా వెళ్లిందనే విషయమై అధికారులు ఏవియేషన్ అధికారులతో మాట్లాడుతున్నారు. ఆగమశాస్త్ర నిబంధనల మేరకు తిరుమల కొండపై నుంచిహెలికాప్టర్ వెళ్లకూడదు. కాగా అది మిలటరీకి చెందిన హెలికాప్టరని తెలిసింది. అది కడప నుంచి తమిళనాడు తాంబరం వైపు వెళుతున్నట్లు సమాచారం.

## మహిళ జీవితాల్లో బాబు ‘దీపం’

మొదటి పేజీ తరువాయి..
జరుగుతుందని సీఎం అన్నారు. వంట గ్యాస్ కోసం వెచ్చించే ఖర్చును గృహిణులు ఇతర అవసరాలకు వాడుకోవచ్చని సీఎం అన్నారు.

పేదల జీవన ప్రమాణాలు పెంచడంలో ఇలాంటి పథకాలు దోహదం చేస్తాయని, అందుకే ఆర్థిక కష్టాలు ఉన్నా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీకి శ్రీకారం చుట్టామని చంద్రబాబు పేర్కొన్నారు. అర్హత గల ఏ ఒక్క లబ్ధిదారునికి ఈ పథకం రాలేదనే విమర్శ రాకుండా కట్టుదిట్టంగా కార్యక్రమాన్ని అమలు



చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో తొలుత రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కార్యదర్శి వీరపాండ్యన్ ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. గ్యాస్ సిలిండర్ రిటైల్ మార్కెట్ ధర రూ.876 లు కాగా కేంద్ర ప్రభుత్వం ప్రతి సిలిండర్ కు రూ.25ల సబ్సిడీ ఇస్తుండగా ప్రస్తుతం ప్రతి సిండర్ ధర రూ.851లుగా ఉందని వివరించారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వల్ల ప్రభుత్వంపై రూ. 2 వేల 684 కోట్ల భారం పడుతుందని, అదే ఐదేళ్ళకు కలిపి రూ.13వేల 423 కోట్ల భారం పడుతుందని తెలిపారు.



మచంద్రపురం నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఆఫీస్‌లో మండలం పార్టీ ప్రెసిడెంట్లు, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించిన ఆంధ్ర రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్

డిజిటల్ న్యూస్ పేపర్

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

మంగళవారం 22, అక్టోబర్ 2024

ఆహ్వానము

## కాకతీయ కన్వెన్షన్ సొసైటీ

## శ్రీనిలయం

(సీనియర్ సిటిజన్స్ కంఫర్ట్ హోమ్)

మరియు

## ఫ్యామిలి రిక్రియేషన్ సెంటర్

## ప్రారంభోత్సవము

KICC
KAKATIYA INTERNATIONAL CONVENTION CENTRE
Meet. Share. Prosper.



ముఖ్య అతిథి :

**శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు గారు**

భారత 13వ ఉపరాష్ట్రపతి

తేది : 22-10-2024 , మంగళవారం ఉదయం 10 గం.లకు

వేదిక : మోతడక గ్రామం, తాడికొండ మండలం, గుంటూరు జిల్లా

విశిష్ట అతిథులు :

**డా. పెమ్మసాని చంద్రశేఖర్**
కేంద్ర గ్రామీణాభివృద్ధి & కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి

**శ్రీ తుమ్మల నాగేశ్వరరావు**
వ్యవసాయ శాఖామాత్యులు, తెలంగాణా

**శ్రీ గొట్టిపాటి రవికుమార్**
విద్యుత్ శాఖామాత్యులు, ఆంధ్రప్రదేశ్

**శ్రీ నాదెండ్ల మనోహర్**
పౌరసరఫరాల శాఖామాత్యులు, ఆంధ్రప్రదేశ్

**శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయలు**
ఎం.పి., నరసరావుపేట



## అభినందనలతో..





## మీ బోడేపూడి వెంకట సుబ్బారావు (బీఎస్ఆర్)

### మేనేజింగ్ డైరెక్టర్ - మహానాడు మీడియా

జనం గుండె చప్పుడు

# మహానాడు

3

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 22, అక్టోబర్ 2024



కృష్ణ-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అలపాటి రాజేంద్ర ప్రసాద్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యుడు, వేమూరు శాసన సభ్యుడు నక్కా ఆనందబాబు, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు, టీడీపీ రాష్ట్ర బ్రాహ్మణ సాధికార అధ్యక్షుడు బుచ్చి రామ్ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ ఎస్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల సంక్షేమానికి ఏడాదికి రూ.20 కోట్లు

మొదటి పేజీ తరువాయి..

త్యాగవీరులను స్మరించుకోవాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించుకుంటున్నామన్నారు.

మన రాష్ట్రంలో చూస్తే విధి నిర్వహణలో సీనియర్ అధికారులు సైతం ప్రాణత్యాగం చేశారన్నారు. ఐపీఎస్ అధికారులు కేఎస్ వ్యాస్, పరదేశి నాయుడు, ఉమేష్ చంద్ర వంటి వారు న్యాయం కోసం, ధర్మం కోసం, ప్రజల కోసం పనిచేసి, ప్రాణత్యాగం చేశారన్నారు. ఇలా అనేక మంది మరణించారన్నారు. వారందరి ఆత్మకు శాంతికలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నానన్నారు. వారి స్ఫూర్తి ప్రతి పోలీస్‌లోనూ ఉందన్నారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు అండగా నిలిచామన్నారు. వారి కుటుంబ సభ్యులు ఉన్నత సర్వీసుల్లో ఉంటూ నేడు రాష్ట్ర ప్రగతికోసం పనిచేసే పరిస్థితికి వచ్చారన్నారు.

## పోలీస్ శాఖ అత్యంత కీలకం:

అన్ని శాఖల కంటే పోలీస్ శాఖ అత్యంత కీలకమని.. సమాజ హితం కోసం చేసే కృషిలో పోలీసులు కీలకపాత్ర పోషిస్తున్నారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడేందుకు రాత్రి, పగలూ అని లేకుండా కష్టపడేది పోలీసులు అని అన్నారు. సంఘ విద్రోహ శక్తులు అనేక రూపాల్లో సమాజానికి సవాళ్లు విసిరే సందర్భంలో వాటిని ఎదుర్కొంటూ ప్రజలను కాపాడటంలో పోలీసుల కృషి వెలకట్టలేనిదన్నారు.

బాద్‌లో ఏర్పాటు చేశామన్నారు. కమ్యూనికేషన్ సిస్టమ్, డేటా సెంటర్ కోసం రూ.25 కోట్లు, ఆయుధాలు, మొబిలిటీ, ఇతర నిర్మాణాల కోసం రాష్ట్ర వాటా కింద రూ. 80 కోట్లు, పోలీసు సంక్షేమం కోసం అయిదేళ్లలో రూ. 55 కోట్లు, ఈ-ఆఫీస్ కోసం రూ. 20 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఇలా 617 పనులకు రూ. 320 కోట్లు ఖర్చు చేసి ముందుకెళుతున్నామన్నారు.

పోలీసు శాఖను సమర్థవంతంగా నిర్వహించాలని, ఎక్కడికక్కడ సవాళ్లను దీటుగా ఎదుర్కొనేందుకు గ్రేహౌండ్స్‌ను ఏర్పాటుచేశామన్నారు. విశాఖపట్నంలో దీనికోసం ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. కేంద్రం రూ. 219 కోట్లు ఇచ్చేందుకు సిద్ధపడితే గత ప్రభుత్వం అది కూడా తీసుకోలేకపోయారన్నారు. కొత్తగా ఫోరెన్సిక్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడం, రీజనల్ ల్యాబ్స్ ఏర్పాటుచేయడానికి కేంద్రం రూ. 152 కోట్లు మంజూరుచేస్తే అదికూడా తీసుకోలేకపోయారన్నారు.

పోలీసు వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు, ఆధునికీకరించేందుకు కేంద్రం ఎప్పటికప్పుడు ముందుకొస్తోందన్నారు. పోలీసులపై పెట్టే పెట్టుబడి.. రాష్ట్ర అభివృద్ధికి పెట్టే పెట్టుబడిగా భావించి రాష్ట్ర ప్రభుత్వాలు అందుకు కృషిచేస్తున్నాయన్నారు.

## సాంకేతికతను ఎప్పడికప్పుడు అందిస్తున్నాం..

నేను ముఖ్యమంత్రిగా తొలిసారి బాధ్యతలు



24X7గా పాటు పనిచేస్తూ విధుల్లో ఉండే పరిస్థితన్నారు. ఇటీవల విజయవాడ వరదల సమయంలో ప్రజలను కాపాడటంలో విశేష కృషి చేసిన పోలీసులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలోని బ్రహ్మోత్సవాలు, ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు సమయంలో పోలీసులు బాగా పనిచేశారన్నారు. శాంతి, భద్రతలను కాపాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శనం చేసుకునేలా కృషిచేశారన్నారు.

## శాంతి, భద్రతలకు తొలి ప్రాధాన్యం:

ఏపీ పోలీసులు సమైక్యాంధ్రప్రదేశ్‌లో గానీ, ఇప్పుడుగానీ దేశంలో ఓ ప్రత్యేక బ్రాండ్ ఉన్న పోలీసులుగా గుర్తింపు సాధించారన్నారు. నక్సలిజాన్ని, కమ్యూనల్ హింసను, ఫ్యాక్షనిజాన్ని, రౌడీయిజాన్ని ఉక్కుపాదంతో అణచివేసిన ఘనత ఏపీ పోలీసులకే దక్కిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జీరో క్రైమ్ ఉండాల, ఎవరైనా నేరాలు చేయాలంటే భయపడే పరిస్థితి రావాలని, దానికోసం సమర్థవంతమైన, పటిష్టమైన వ్యవస్థకు శ్రీకారం చుట్టాలన్నారు. శాంతి, భద్రతలు అనేవి ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యమన్నారు. పోలీసు సంక్షేమం అనేది ఈ ప్రభుత్వ బాధ్యత, పోలీసు వ్యవస్థను పటిష్ట యంత్రాంగంగా తయారు చేయడం మా కర్తవ్యంగా భావిస్తున్నానన్నారు.

## పోలీసు వ్యవస్థలో సంస్కరణలు తెచ్చాం:

2014 తర్వాత పోలీసు వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చామని, అవసరం మేరకు వాహనాలు, పరికరాలు, సాంకేతిక సౌకర్యాలను అందుబాటులో ఉంచామన్నారు. ఏపీ పోలీస్ అంటే దేశంలోనే మోడల్ పోలీస్ గా ఉండాలనే ఉద్దేశంతో వివిధ చర్యలు తీసుకున్నామన్నారు. 2014-19లో రూ.600 కోట్లు ఖర్చు చేశామన్నారు. కొత్తగా వాహనాలకు రూ. 150 కోట్లు ఖర్చు చేశామన్నారు.

పోలీస్ స్టేషన్లు, నివాస క్వార్టర్స్‌లో మౌలిక సదుపాయాలు కోసం, మంగళగిరి పోలీస్ హెడ్ క్వార్టర్స్, టెక్ టవర్ నిర్మాణం కోసం రూ.170 కోట్లు ఖర్చు చేశామన్నారు. పోలీసుకార్యాలయాల మరమ్మతులు, నిర్వహణ కోసం రూ. 60 కోట్లు ఖర్చు చేశామన్నారు. అధునాతన టెక్నాలజీ రావాలనే ఉద్దేశంతో రూ. 27 కోట్లు ఖర్చుచేసి, ఏపీఎఫ్ఎస్ఎల్ ఎక్విప్‌మెంట్‌ను కొనుగోలు చేశామన్నారు.

దేశంలోనే అత్యాధునిక ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్‌ను సమైక్యాంధ్రాలో ఆనాటి ముఖ్యమంత్రిగా హైదరా

చేపట్టిన నాటి నుంచి ఎప్పుడూ పోలీసు వ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధపెట్టామన్నారు. ఆధునిక ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసు శాఖకు ఎప్పటికప్పుడు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలకుందన్నారు. మనవద్ద అధునాతన ఎక్విప్‌మెంట్ లేకుంటే నేరస్థులతో పోరాడలేమని, పోలీసు వ్యవస్థపై ప్రత్యేక దృష్టి పెడతామని, ఆధునిక పరికరాలు తెప్పిస్తా మన్నారు.

రూ.100 కోట్ల పైబడిన బిల్లులుంటే వాటన్నింటినీ పరిష్కరించామన్నారు. దిశ చట్టం లేదుగానీ.. దిశ పేరుతో వాహనాలకు రూ. 16 కోట్ల బిల్లు పెండింగ్ పెడితే అవి కూడా చెల్లించామన్నారు. కమ్యూనికేషన్ పరికరాలు, నిర్మాణాలు, సైబర్ ల్యాబ్ కోసం గత ప్రభుత్వం రూ. 20 కోట్లు పెండింగ్ పెడితే వాటిని క్లియర్ చేశామన్నారు. కేంద్రమిచ్చే నిధుల్లో రాష్ట్ర వాటా కింద 2021-22 వరకు ఇవ్వాల్సిన రూ. 61 కోట్లు పెండింగ్ పెడితే వాటిని క్లియర్ చేశామన్నారు. ఎవరైనా తప్పుచేస్తే వెంటనే వారిని పట్టుకునే వ్యవస్థ మనదగ్గర ఉంటే ఎవరైనా భయపడే పరిస్థితి ఉంటుందన్నారు.

గత ప్రభుత్వం హయాంలో కక్షసాధింపు, రాజకీయ వేధింపుల కోసం పోలీసులను తయారుచేసే పరిస్థితికి వచ్చారన్నారు. అలాంటి పనులకు ప్రతిష్టాత్మక ఐపీఎస్ వ్యవస్థను ఉపయోగించారన్నారు. పోలీసులంటే రాగద్వేషాలకు అతీతంగా పనిచేసే వ్యవస్థ, నేరస్థులు ఏ రూపంలో వచ్చినా పసిగట్టి సమర్థవంతంగా ఎదుర్కొనే వ్యవస్థ అని అన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి రక్షణ కోసం రూ. 12 కోట్లతో కంచె వేసుకొనన్నారన్నారు.

ఫింగర్ ప్రింటింగ్ ఐడెంటిఫికేషన్ వంటి వ్యవస్థ నిర్వహణ కోసం అయిదేళ్లలో రూ.10 కోట్లు ఇవ్వలేకపోయారన్నారు. మరోవైపు సర్వే రాళ్లపైన రూ. 700 కోట్లు తగలేసిన వ్యక్తి సీసీటీవీ కెమెరాల కోసం రూ. 700 కోట్లు ఇవ్వలేకపోయారన్నారు. ఈ మొత్తం ఇచ్చుంటే ఈరోజు అఘాయిత్యాలు జరిగే పరిస్థితి ఉండేది కాదన్నారు. విశాఖలో రూ. 500 కోట్లతో ప్యాలెస్ కట్టుకున్న వ్యక్తి పోలీసులకు సరెండర్ లీవ్‌లు ఇవ్వకపోవడం చాలా బాధాకరన్నారు.

నాకు కూడా పెను సవాళ్లు ఉన్నాయని, రూ. 10,50,000 కోట్లు గత ప్రభుత్వం వారసత్వంగా తీసుకున్న అప్పులన్నింటికీ వడ్డీ చెల్లించాలన్నారు. అప్పులు చెల్లించాల్సి ఉంది, ఇదే సమయంలో మీ సంక్షేమానికి పనిచేయాల్సిన అవసరముందన్నారు.

## రాజకీయాల ముసుగులో నేరాలకు పాల్పడే

## వారిపై కఠిన చర్యలు:

నేడు పోలీసు శాఖలో అనేక సవాళ్లు ఉన్నాయి, సైబర్ నేరాలూ పెరుగుతున్నాయన్నారు. నేరగాళ్ల కంటే మెరుగ్గా మనం టెక్నాలజీని అప్‌డేట్ చేసుకుంటే శాంతిభద్రతలను కాపాడగలమన్నారు. మనది పైచేయి అయినప్పుడే నేరగాళ్లను కట్టడిచేయగలుగుతామన్నారు. కొందరు రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడుతున్నారు. పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేయాలని ప్రయత్నిస్తున్నారన్నారు.

ఆ ముసుగు తీసి శాంతిభద్రతలను కాపాడే విషయంలో పోలీసులకు అండగా ఉండే బాధ్యత ఈ ప్రభుత్వానిదని తెలియజేస్తున్నామన్నారు. 1995 నుంచి టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నామన్నారు. బాడీ వార్న్ కెమెరాలు తీసుకొచ్చామన్నారు. సెంట్రల్ కంట్రోల్ రూమ్ నుంచి పరిస్థితిని పర్యవేక్షించే వ్యవస్థను తీసుకొచ్చామన్నారు. డ్రోన్స్, సీసీటీవీ, సెల్‌ఫోన్లను సమర్థవంతంగా ఉపయోగించుకో గలిగితే, రియల్‌టైమ్ పరిస్థితిని మానిటరింగ్ చేయ గలిగితే నేరస్తులు దగ్గరకొచ్చేందుకు భయపడతారన్నారు.

మూడో నేత్రం మన పోలీసు వ్యవస్థ అన్నారు. ఇప్పుడు మూడో నేత్రానికి సహకరించే వ్యవస్థ టెక్నాలజీ అని తెలియజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రతి సెన్సిటివ్ ప్రాంతంలో సీసీటీవీ కెమెరా ఉంటుందన్నారు. నేరుగా కంట్రోల్ రూమ్‌కు అనుసంధానమవుతుందన్నారు. అనలిటిక్స్, డేటాను మానిటర్ చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా రౌడీయిజం చేయాలని చూస్తే అదే వారికి చివరిరోజు కావాలనేది నా ఆకాంక్ష, ఆ విధంగా మా పోలీసు వ్యవస్థను తయారుచేస్తామన్నారు.

నేరగాళ్లకు శిక్షపడేలా చేస్తామన్నారు. కొందరు రాక్షసులు మాదిరి ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారన్నారు. లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. ఆడబిడ్డలకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నా, మోసగాళ్ల ట్రాప్‌లో పడొద్దని కోరుతున్నానన్నారు. ప్రతికేసునూ ఒక సవాలుగా తీసుకొని ఛేదిస్తామన్నారు. చట్టపరంగా శాశ్వత పరిష్కారాన్ని చూపుతామన్నారు. హిందూపురం, బద్వేల్, బాపట్ల ఘటనలకు సంబంధించి మూడు కేసులనూ ప్రత్యేక కోర్టుకు అప్పగిస్తున్నామన్నారు. తద్వారా తప్పుచేసిన వారికి శిక్ష పడుతుందన్నారు. నేరగాళ్లకు గుణపాఠం తప్పదన్నారు. పోలీసు శాఖను తక్కువగా అంచనా వేయొద్దు అని నేరగాళ్లను పకడ్బందీగా కట్టడి చేస్తామన్నారు. గత ప్రభుత్వం రూ.763 కోట్లు మేర పోలీసులకు సరెండర్ లీవ్‌లు, జీపీఎఫ్, టీఏ బిల్లులు. ఇలా అన్నింటినీ పెండింగ్‌లో పెట్టారు. నేను హామీ ఇస్తు న్నామన్నారు. అంచెలవారీగా అందరికంటే ముందుగా పోలీసు శాఖకు సహకరించేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. వాటన్నింటినీ క్లియర్ చేస్తామని తెలియజేస్తున్నామన్నారు.

రానున్న రోజుల్లో 6,100 మంది పోలీస్ కానిస్టేబుళ్లను నియమించే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఈ సంవత్సరం నుంచి పోలీసు సంక్షేమం కోసం కనీసం రూ. 20 కోట్లు ఇస్తామన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం కోసం అమరావతిలో ఒక ప్రత్యేక ప్రాంతాన్ని ఏర్పాటుచేసుకుందామన్నారు. వచ్చే ఏడాది నుంచి అక్కడే దినోత్సవాన్ని జరుపుకుందామన్నారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలో ఒక అగ్రదేశంగా తయారవుతుందన్నారు.

మన రాష్ట్రాన్ని కూడా తీర్చిదిద్దే బాధ్యత మన పోలీసు వ్యవస్థపై ఉందన్నారు. అందుకు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. మరోసారి పోలీసు అమర వీరులకు ఘన నివాళులర్పించిన అనంతరం గౌరవ ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ముగించారు.

హోమ్ శాఖ మంత్రి అనిత మాట్లాడుతూ.. దేశ భద్రత కోసం ప్రాణాలను అర్పించిన పోలీసుల త్యాగాలను స్మరిస్తూ ప్రతి ఏడాది అక్టోబర్ 21వ తేదీని పోలీస్ సంస్మరణ దినంగా దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ సంస్మరణ దినాన్ని 'పోలీస్ ఫ్లాగ్ డే' గా అక్టోబర్ 21 వతేదీ నుండి 31 వ తేదీ వరకు నిర్వహించాలని భారత ప్రభుత్వం గతేడాది ఒక సముచిత నిర్ణయం తీసుకుని అమలు చేస్తోందన్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా ప్రజల ధన, మాన, ప్రాణాలను రక్షించడమే విధిగా, కర్తవ్య నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేసి అమరులైన పోలీసు వీరులందరికీ ఈ సందర్భంగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నామన్నారు. అసాంఘిక శక్తులని ఎదిరించి వీరమరణం పొందిన శ్రీ కె.ఎస్.వ్యాస్ ఐపీఎస్, ఉమేష్ చంద్ర, ఐపీఎస్, పరదేశి నాయుడు మరియు నక్సల్స్ తో పోరాటం చేస్తూ మరణించిన ఆర్.ఐ ప్రసాద్ బాబు వారిలో మచ్చుకకు కొందరు మాత్రమే అని తెలిపారు.

మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పోలీస్ అమరవీరుల కుటుంబాల సంక్షేమం దిశగా అడుగులు వేస్తుందన్నారు. విజయవాడ వరదల సమయంలో సాయం అందిస్తూనే శ్రీవారి బ్రహ్మోత్సవాలు, దసరా శరన్నవరాత్రులు, విజయనగరం సిరిమానోత్సవం వంటి కార్యక్రమాల్లో గట్టి బందోబస్తు నిర్వహించి ఎక్కడా చిన్న ఇబ్బంది కలగకుండా చేయగలిగామన్నారు.

1959 అక్టోబర్ 21న భారత్-చైనా సరిహద్దుల్లోని ఆక్సాయ్ చిన్ ప్రాంతంలో డీఎస్పీ కరణ్‌సింగ్ నేతృత్వంలో 21 మంది సభ్యుల బృందం సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తుండగా, చైనా రక్షణ



బలగాలు మన భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో సీఆర్పిఎఫ్ దళం వారిని దీటుగా ఎదురొడ్డి పోరాడిందన్నారు. ఆ పోరాటంలో పది మంది భారతీయ జవాన్లు ప్రాణాలను కోల్పోయారన్నారు. ఆ త్యాగానికి గుర్తుగా ప్రతి ఏడాదీ అన్ని రాష్ట్రాల్లో పోలీసులతో కూడిన బృందం ఈ పవిత్ర స్థలాన్ని సందర్శించి నివాళులు అర్పించడం ఆనవాయితీ అన్నారు.

డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ లక్ష్యం. దీనికోసం ప్రత్యేక మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయడంతో పాటు స్టేట్ టాస్క్ ఫోర్స్ ని ప్రత్యేకంగా రూపొందించాం. సోషల్ మీడియా ప్లాట్ ఫాంల ద్వారా యువత డ్రగ్స్, గంజాయి బారిన పడకుండా అవగాహన కల్పిస్తుమన్నారు.

డీజీపీ ద్వారకా తిరుమల రావు మాట్లాడుతూ.. అక్టోబర్ 21 అత్యంత ప్రాముఖ్యత కలిగిన త్యాగాల దినం.. భారత పోలీసుల త్యాగ నిరతిని ప్రపంచానికి చాటి చెప్పినరోజు అక్టోబర్ 21 అని అన్నారు.. 1959 అక్టోబర్ 21న భారత్-చైనా సరిహద్దు ప్రాంతంలో డీఎస్పీ కరణ్‌సింగ్ నేతృత్వంలో కొద్ది మంది సీఆర్పిఎఫ్ దళంసభ్యుల బృందం వీరోచితంగా నిరోదించే ప్రయత్నంలో అంతిమంగా తమ ప్రాణాలను సైతం బలిపెట్టారన్నారు.

చివరి రక్తపు బొట్టు వరకు శత్రువులను అడ్డుకుంటూ పోరాడారే తప్ప వారికి వెన్ను చూపి పారిపోలేదన్నారు. ధీరత్వం ప్రదర్శించి వీర స్వర్గాన్ని అలంకరించారన్నారు.. ఆనాటి నుంచి అక్టోబర్ 21 నాడు పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా జరుపుకుంటూ ఆ మహనీయుల మహోన్నత త్యాగాలను స్మరించుకుంటూ నివాళులు అర్పిస్తున్నామన్నారు. వారి వీర మరణాలతో స్ఫూర్తిని, ప్రేరణలను పొందుతున్నామన్నారు

పోలీసు ఉద్యోగం అంటే రోజులో కొన్ని గంటలే నిర్వహించటం కాదు.. జీవితాన్నే సమాజానికి అంకితం చేయడం అన్నారు.. అనుక్షణం వెంటాడే ఆపదను గమనిస్తూ అడుగడుగునా వెంటాడే ప్రమాదాలను గమనిస్తూ ఇలా మొత్తంగా సవాళ్లతోనే సహజీవనం చేసేదే ఈ పోలీసు ఉద్యోగం అని అన్నారు.. సమాజంలో శాంతి, భద్రతలు కాపాడటమే పోలీసు ప్రథమ కర్తవ్యం అని అన్నారు.

పోలీసు ఉద్యోగ బాధ్యతలు కాపాడాలంటే ఎంతో తెగువ, ధృఢ సంకల్పం కలిగి ఉండాలన్నారు.. కుటుంబ సంక్షేమం కంటే సమాజ రక్షణ కే కట్టుబడి ఉండాలన్నారు.. సమాజ శాంతి, సుస్థిరతే మన విధి నిర్వహణకు ప్రతీకలు కావాలి అని అన్నారు.. సామాన్య ప్రజల సంతోషమే మన మానసిక వేదికలవ్వాలి.. పోలీసుల త్యాగాలు, వారి ఆశయాలు వృధా పోనీయకుండా ఆ బాధ్యతను ముందుకు తీసుకువెళ్లే గురుతర బాధ్యత మనందరిపై ఉందన్నారు. పోలీసు అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలిచి భరోసా అందిస్తున్నారన్నారు.

పోలీసు సంస్మరణ దినోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, ఐజీ ఇంటలిజెన్స్ సీహెచ్. శ్రీకాంత్, పోలీసు ఉన్నతాధికారులు, పోలీసు సిబ్బంది, పోలీసు అమర వీరుల కుటుంబాలు, తదితరులు పాల్గొన్నారు.





పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ అధ్యక్షతన ఒంగోలులో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, 20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్ , కలెక్టర్ తమీమ్ అన్సారీ గారు, జిల్లా జడ్జి భారతీ, ఒంగోలు పట్టణ మేయర్ సుజాత మరియు ఇతర ప్రముఖులు హాజరయ్యారు.





## ప్రజా రెవెన్యూ దర్బార్

భూ సమస్యల పరిష్కార వేదిక పేరుతో ఈరోజు, రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండల కేంద్రంలో, ధర్మవరం ఆర్డీవో మహేష్ మరియు రామగిరి మండల రెవెన్యూ అధికారులతో కలసి రైతులకు సంబంధించి దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించే కార్యక్రమంలో పాల్గొన్న రాప్తాడు శాసనసభ్యురాలు శ్రీమతి పరిటాల సునీతమ్మ



బి.ఆర్.ఎస్ అధినేత కేసీఆర్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



తన జన్మదినం సందర్భంగా బి.ఆర్.ఎస్ అధినేత కేసీఆర్‌ని సోమవారం ఎర్రవెల్లిలోని వారి నివాసంలో కలిసి ఆశీస్సులు తీసుకున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే పీ వివేకానంద్ , ఈ సందర్భంగా కేసీఆర్ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

బి.ఆర్.ఎస్ అధినేత కేసీఆర్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు.









వరంగల్ ఏనుమాముల మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో సోమవారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తూర్పు నియోజకవర్గ కాటమయ్య రక్షక కవచ కిట్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కలెక్టర్ డాక్టర్ సత్య శారదాతో కలిసి గీత కార్మికులకు కిట్లు పంపిణీ చేశారు. కార్పొరేటర్లు పోశాల పద్మ, భోగి సువర్ణ, చింతాకుల అనిల్, ఉమా దామోదర్ యాదవ్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పాలత, గౌడ సంఘ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

4

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ||మంగళవారం 22, అక్టోబర్ 2024||


## మనవరాలి పెళ్ళిలో... మాజీ మంత్రి మల్లారెడ్డి మాస్ డ్యాన్స్



**మల్కాజిగిరి,మహానాడు:** మాజీ మంత్రి మల్లారెడ్డి తన డాన్స్‌తో మరోసారి అలరించారు. తన మనవరాలు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కుమార్తె సంగీత్ ఫంక్షన్‌లో డీజే టిల్లు పాటకు ఆయన మాస్ స్టెప్స్‌తో డాన్స్ ఇరగదీశారు. ప్రొఫెషనల్ డాన్సర్లతో కలిసి కాలు కదిపిన ఆయన పర్ఫార్మెన్స్‌కు అందరూ విజిల్స్, అరుపులతో వేదికను హోరెత్తించారు. మొత్తంగా మల్లారెడ్డి మాస్ డాన్స్ వీడియో సోషల్ మీడియాలో వైరలవుతోంది.



### పోలీస్ అమరవీరుల త్యాగాల ఫలితమే

# సమాజానికి స్వేచ్ఛ

- తెగువను నేర్పిన పోలీస్ తల్లిదండ్రులు, కుటుంబాలకు సెల్యూట్
- టెక్నాలజీని వినియోగించుకుని సైబర్ నేరాలను నియంత్రిస్తాం
- 6,100 కానిస్టేబుల్ ఉద్యోగాలను రాబోయే 6 నెలల్లో భర్తీ చేస్తాం
- బందోబస్తు సమయంలో పోలీసుల పనితీరు ప్రశంసనీయం
- రూ.10 కోట్లతో సైనిక్ కార్పొరేషన్ ఏర్పాటు చేశాం
- సీఎం చంద్రబాబు నాయకత్వంలో పోలీసుల సంక్షేమం దిశగా అడుగులు
- 'పోలీస్ అమరవీరులను సంస్మరించుకునే రోజు' సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత

**అమరావతి,మహానాడు:** పోలీస్ అమరవీరుల త్యాగాల వల్లనే సమాజం స్వేచ్ఛగా బతుకుతుందని హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. తెగువను నేర్పుతూ కని, పెంచిన పోలీసుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు ఆమె సెల్యూట్ చేశారు.

సోమవారం విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన 'పోలీసు అమరవీరుల సంస్మరణ దినం' సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ విధి నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేసిన వారికి ఈ సమాజం రుణపడి ఉందన్నారు.

సంఘ విద్రోహ శక్తులను ఎదిరించి తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన కె.ఎస్.వ్యాస్, ఉమేష్ చంద్ర, పరదేశి నాయుడు వంటి వారెందరో పోలీస్ వ్యవస్థకే ఆదర్శమన్నారు. పోలీస్‌అమరవీరుల స్థూపం వద్ద కర్తవ్య నిర్వహణలో తమ ప్రాణాలను కోల్పోయిన వారికి ఈ సందర్భంగా హోం మంత్రి అనిత నివాళులర్పించారు. నవతరానికి ఉత్సాహాన్ని స్ఫూర్తిని, ప్రేరణను రగిలించడమే పోలీసు అమరవీరుల సంస్మరణ నిర్వహించుకోవడం వెనుక ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

# 'సప్లయ్'లో అంతరాయాలకు చెక్!

- త్వరితగతిన సేవలకు ప్రత్యేక సిబ్బంది, వాహనాలు
- విద్యుత్ అంబులెన్స్‌ల ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, మహానాడు:** దేశంలో ఎక్కడా లేని రీతిలో ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందిచేందుకు అంబులెన్స్ తరహాలో ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేశామని, గ్రేటర్ హైదరాబాద్ నగరంలో విద్యుత్ సరఫరాలో ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే వెను వెంటనే పునరుద్ధరించేందుకు అంబులెన్స్ తరహాలో సెంట్రల్ బ్రేక్ డౌన్(సీబీడీ) విభాగాన్ని పటిష్ఠపరిచేందుకు అన్ని డివిజన్ లలో ప్రత్యేక వాహానాలను అందుబాటులోకి తీసుకు వస్తున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇవి 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయని, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే వినియోగదారులు 1912 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేస్తే వెంటనే అత్యవసర సేవల సిబ్బంది అందుబాటులోకి వస్తారని తెలిపారు.

గ్రేటర్ హైదరాబాద్ నగరంలో అత్యవసర విద్యుత్ సేవల పునరుద్ధరణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహానాలను ఆయన సోమవారం ప్రారంభించిన అనంతరం మీడియాతో ఏమన్నారంటే... ప్రస్తుతం హైదరాబాద్ మహానగరంలో 57 సబ్ డివిజన్‌లు ఉన్నాయి ప్రతి డివిజన్‌కు ఒక వాహానాన్ని కేటాయిస్తున్నాం. రోజురోజుకూ పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, వినియోగదారుల సంఖ్యకు అనుగుణంగా సేవలను విస్త రిస్తున్నాం. ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే తక్షణమే సిబ్బంది అవసరమైన యంత్ర పరికరాలతో పూర్తిస్థాయిలో స్వల్ప వ్యవధిలోనే పునరుద్ధరణ చేపడతారు.

ప్రతి వాహనంలో ఒక అసిస్టెంట్ ఇంజనీర్, ముగ్గురు లైన్స్ సిబ్బంది అవసరమైన మెటీరియల్‌తో 24 గంటల పాటు సిద్ధంగా ఉంటారు. ప్రతి వాహనంలో థర్మో విజన్ కెమెరాలు, పవర్ రంపం మిషన్, నిచ్చెనలు, ఇన్సులేటర్లు, కండక్టర్లు, కేబుల్స్ అవసరమైన అన్ని భద్రతా పరికరాలు.. సాధనాలతో ఈ వాహనం సిద్ధంగా ఉంటుంది. ఈ వాహనంలో ఎర్త్ రాడ్లు, హెల్మెట్ వంటి అన్ని భద్రతా పరికరాలు ఉంటాయి. వాహనాలు ట్రాన్స్ఫార్మర్లను లాగ గలిగే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఫలితంగా సిబ్బంది వాటిని తక్కువ సమయంలో తరలించడానికి, మార్చడానికి అవకాశం ఏర్పడుతుంది.

TGAIMS యాప్ అత్యవసర ప్రదేశాన్ని గుర్తించడంలో సహాయపడుతుంది. సిబ్బంది అవసరమైన ప్రదేశానికి వేగంగా చేరుకోవడానికి ఉపయోగపడుతుంది. ఈ వాహానాలను విద్యుత్ అంబులెన్సులు అని పిలవచ్చు. ఇవి ఎలక్ట్రికల్ ఎమర్జెన్సీలను అత్యవసరంగా సరిదిద్దడానికి సహాయపడతాయి. తద్వారా వినియోగ దారులకు వేగంగా, మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయి.

ఈ వాహానాలు దిగ్విజయంగా సేవలు అందించాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను. కార్యక్రమంలో ఇంధనశాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సీఎండీ లు ముషారఫ్ అలీ, వరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య ఏవోపై చాకుతో విద్యార్థి దాడి!

- గొంతులోకి దిగిన చాకు
- ఫీజు చెల్లించలేదని విద్యార్థికి బూతులతో తిట్లు!
- సగం చెల్లించినా 80 శాతం కట్టాలని ఏవో డిమాండ్
- సంక్రాంతి తర్వాత మొత్తం కడతామని విన్నపం
- అయినా అందరి ముందు ఎగతాళి
- హాస్టల్‌లోకి వెళ్ళనీయకుండా అరగంట పాటు క్యాంపస్‌లో నిలబెట్టిన వైనం
- ఆగ్రహం పట్టలేక దాడి
- పోలీసుల అదుపులో ఇంటర్ విద్యార్థి
- తిరుచానూరు జూ.కాలేజ్ లో ఘటన

**తిరుపతి, మహానాడు:** తిరుచానూరు శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ లో ఏవోపై విద్యార్థి చాకుతో దాడికి పాల్పడ్డాడు. చాకు ఏవో గొంతులోకి దిగింది.

ఈ ఘటనకు పాల్పడ్డిన విద్యార్థి ఇంటర్ మెదటి సంవత్సరం చదువుతున్నాడని, దసరా సెలవులకు వెళ్లి ఆదివారం సాయంత్రం వచ్చాడని యాజమాన్యం తెలిపింది. కాలేజ్ ఫీజు బకాయి విషయంలో అందరి ముందు ఏవో ఎగతాళి చేశాడని దీంతో విద్యార్థి ఆగ్రహంతో దాడి చేశాడని తెలుస్తోంది. విద్యార్థి సగానికిపైగా ఫీజు చెల్లించాడని, 80 శాతం ఫీజు కట్టాలని ఏవో డిమాండ్ చేస్తూ బాధిత విద్యార్థిని హాస్టల్‌లోకి వెళ్ళనీయకుండా అరగంట పాటు క్యాంపస్‌లో నిలబెట్టినట్టు సమాచారం.

సంక్రాంతి సెలవుల్లో మొత్తం చెల్లిస్తామని చెప్పినా వినకుండా బూతులు తిడుతూ విద్యార్థిని వేధించడంతో పండ్లు కోయడానికి ఇంటి నుంచి తెచ్చుకున్న చాకుతో విద్యార్థి ఈ దాడి చేసినట్టు తెలుస్తోంది.

ఇదిలావుండగా, విద్యార్థి మానసిక స్థితి బాగా లేదంటూ యాజమాన్యం ప్రచారం చేస్తోందని, నాలుగు సార్లు సూసైడ్‌కు ప్రయత్నించాడంటూ పోలీసులకు చెప్పినట్టు పలువురు అంటున్నారు. కాగా, ఆ విద్యార్థిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



## పోలీస్ త్యాగాలు మరువలేనివి

- పోలీస్ అమరవీరుల దినోత్సవంలో ఎస్పీఎఫ్ కమాండెంట్ శంకర్రావు

**గుంటూరు, మహానాడు:** పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ త్రివిక్రమ్ వర్మ ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ జనరల్ బీవీ రామి రెడ్డి ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో అధికారులు, సిబ్బంది అమరవీరులకు రెండు నిమిషాల మౌనం పాటిస్తూ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విజయవాడ జోన్ ఎస్పీఎఫ్ కమాండెంట్ ముద్దాడ శంకర్రావు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీస్ సిబ్బంది చేసే త్యాగాలు మరువలేనివని, సిబ్బంది సేవలను ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలని, వ్యక్తిగత జీవితం కంటే తమ విధులకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారని తెలిపారు.



**శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా రక్షణకు రాత్రింబవళ్లు పనిచేసేది పోలీసులేనని విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. విధి నిర్వహణలో ఎందరో పోలీసులు తమ ప్రాణాలు సైతం త్యాగం చేశారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా వారి సేవలు స్మరిస్తూ, నివాళులర్పిస్తున్నానని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.**



**విజయవాడ ధర్నా చౌక్‌లో వైద్య, ఆరోగ్య శాఖలో భాగమైన నేషనల్ హెల్త్ మిషన్‌లో గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ తమ డిమాండ్లపై చేస్తున్న ధర్నాకు ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఏవీ నాగేశ్వరరావు, ఎన్‌హెచ్ఎం జేఏసీ రాష్ట్ర అధ్యక్షురాలు దయామణి, తదితరులు సోమవారం మద్దతు తెలిపారు.**



కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అయిన మంత్రి సత్యకుమార్

# 'అమరావతి'కి కోసం ఏపీ సీఆర్డీయేకు రూ. 11,000 కోట్ల రుణం మంజూరుకు హామీ

- ఫలించిన మంత్రి నారాయణ ఢిల్లీ పర్యటన

**న్యూఢిల్లీ,మహానాడు:** హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్(హడ్కో) అధికారులతో ఏపీ మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్ సోమవారం ఢిల్లీలో సమావేశమయ్యారు. అమరావతి నిర్మాణం, నెల్లూరులో అభివృద్ధి కార్యక్రమాలకు హడ్కో నుంచి రుణసదుపాయంపై చర్చ జరిగింది.

అమరావతి నిర్మాణంలో ప్రభుత్వ ఆలోచన విధానాన్నిహడ్కో అధికారులకు మంత్రి వివరించారు. అమరావతి నిర్మాణం కోసం ఏపీ సీఆర్డీయేకు 11,000 కోట్ల రుణం మంజూరుకు హామీ లభించింది.

నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో పలు అభివృద్ధి పనులకు వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంతో పెండింగ్‌లో ఉన్న 165 కోట్లు రుణం విడుదలకు హడ్కో అంగీకరించింది. వారం రోజుల్లో రుణం ప్రక్రియ ప్రారంభిస్తామని వెల్లడించింది. ఈ సమావేశంలో హడ్కో సీఎండీ సంజయ్ కుల్ శ్రేష్ఠ, హడ్కో విజయవాడ రీజినల్ చీఫ్ బీఎస్ఎన్ మూర్తి పాల్గొన్నారు.



# క్యాన్సర్ రహిత కోవూరు నా లక్ష్యం

- 35 ఏళ్లు దాటిన ప్రతి మహిళ మూడేళ్లకు కోసారైనా మామోగ్రాం టెస్ట్ చేయించు కోవాలి.
- తొలి దశలో గుర్తించి ట్రీట్మెంట్ చేయిస్తే 90 శాతం క్యాన్సర్ మరణాలను అరికట్టవచ్చు.
- వైద్య సిబ్బందితో పాటు నాయకులు, పాత్రికేయులు సామాజిక బాధ్యతగా క్యాన్సర్ స్క్రీనింగ్స్‌పై అవగాహన కల్పించండి.
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**కోవూరు,మహానాడు:** క్యాన్సర్ అనగానే అదేదో చికిత్స లేని జబ్బు అన్న భయాందోళనలు వీడాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. ప్రస్తుతం వున్న అధునాతన వైద్య విధానాల ద్వారా తొలి దశలో గుర్తించ గలిగితే క్యాన్సర్ వ్యాధికి చికిత్స వుందన్నారు.

విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్స్ చేసే పింక్ బస్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి మాట్లాడుతూ మన దేశంలో క్యాన్సర్ బాధితుల్లో ప్రతి ముగ్గురిలో ఇద్దరు వ్యాధి ముదిరిన తరవాతే డాక్టర్లను సంప్రదిస్తున్నారని క్యాన్సర్ అని నిర్ధారించి మెరుగైన చికిత్స అందించే లోపే జరగాల్సిన నష్టం జరిగి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

అవగాహన లేక పోవడం, నిరక్షరాస్యత, భయం, వివిధ రకాల అపోహల వల్లే క్యాన్సర్



నిర్ధారణ ఆలస్యం అవుతోందన్నారు. తొలి దశ లోనే చికిత్సచేయడం ద్వారా 90 శాతం క్యాన్సర్ మరణాలను అరికట్టవచ్చన్నారు. 35 ఏళ్లు దాటిన ప్రతి మహిళ మూడేళ్లకు ఒక సారైనా మామోగ్రాం పరీక్ష చేయించుకోవాలని కోరారు.

క్యాన్సర్ రహిత కోవూరుగా మార్చాలనే సంకల్పంతో సెప్టెంబర్ 10 న ఇందుకూరు పేట మండల కేంద్రంలో క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలు ప్రారంభించామన్నారు. 600 మంది పరీక్షలు చేయించుకోగా 97 మందిని అనుమానితులుగా గుర్తించి తదుపరి వైద్య సేవలకై తిరుపతిలోని స్విమ్స్ హాస్పిటల్‌కు తరలించామన్నారు. కొడవలూరు మండలంలో 1017 మంది క్యాన్సర్ స్క్రీనింగ్స్ చేయించుకోగా 150 పాజిటివ్ కేసులు వచ్చాయని కోవూరు మండలంలో 1200 మందికిగాను 127 మంది క్యాన్సర్ అనుమానితులుగా తేలారన్నారు. వీరిలో చాలా మంది తిరుపతిలోని స్విమ్స్ హాస్పిటల్ లోను మరి కొందరు స్థానికంగా వైద్య సేవలు చేయించు కుంటున్నారన్నారన్నారు. అవసరమైతే టిటిడి ఆధ్వర్యంలోని ప్రాణదానం ట్రస్ట్ ద్వారా ఉచితంగా సర్జరీ కూడా చేయించు కోవచ్చాన్నారు.

ఈ కార్యక్రమంలో బుచ్చి సిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ మనోజ్ కుమార్, డాక్టర్ పద్మజ,




మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, మున్సిపల్ కమీషనర్ చంద్రశేఖర్ రెడ్డి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ శ్రీహరి, స్థానిక కౌన్సిలర్లు ప్రత్యూష, నస్రీన్ ఖాన్, బుచ్చిరెడ్డి పాళెం టిడిపి అర్బన్ మరియు రూరల్ మండల అధ్యక్షులు ఎంవి శేషయ్య, బత్తుల హరికృష్ణ, టిడిపి నాయకులు ఏటూరి శివ రామ కృష్ణా రెడ్డి, నెల్లూరు ప్రభాకర్ రెడ్డి, హరనాథ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని అమలు చేయండి

- మంత్రి దామోదర రాజనరసింహాతో టీయూడబ్ల్యూజే భేటీ

**హైదరాబాద్,మహానాడు:** గత ఐదేళ్ల నుండి రాష్ట్రంలో జర్నలిస్ట్స్ హెల్త్ స్కీం (JHS) సక్రమంగా అమలుకాక పోవడంతో జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అది అమలయ్యేలా పగడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి. దామోదర రాజ నర్సింహాను తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది.



టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే.విరాహత్ అలీ నైతృత్వంలో ప్రతినిధి బృందం బంజారా హిల్స్ లోని ఆరోగ్యశ్రీ కార్యాలయంలో, మంత్రి దామోదర రాజనర్సింహాను, రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు ఆర్.వి.కర్ణన్‌ను కలిసి జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుపై చర్చింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు EJHS పథకాన్ని ప్రవేశపెట్టి, హెల్త్ కార్డులు జారీ చేయగా, ఆ పథకం 2019వరకు సక్రమంగా పనిచేసిందని విరాహత్ అలీ తెలిపారు.

కారణాలు ఏమిటో తెలియదు కానీ గత ఐదేళ్లుగా వైద్యం కోసం జర్నలిస్టులు కార్పొరేట్ ఆసుపత్రులకెళ్తే హెల్త్ కార్డులను తిరస్కరిస్తున్నారని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఐదేళ్ల కాలంలో వివిధ ప్రమాదాలు, కరోనా కాటు, ఆయా వ్యాధులకు గురై రాష్ట్రంలో దాదాపు 300మంది జర్నలిస్టులు అకాలమరణానికి గురైనట్లు ఆయన తెలిపారు. పథకం అమలుకాక పోవడంతో పలువురు జర్నలిస్టులు అప్పులు చేసి చికిత్స పొందుతున్నట్లు ఆయన విచారం వ్యక్తం చేశారు.

వెంటనే ఆరోగ్య పథకాన్ని పునరుద్ధరించి జర్నలిస్టులకు ఆరోగ్య భద్రతా కల్పించాలని మంత్రి దామోదర రాజానరసింహాను కోరారు. మంత్రిని కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందంలో రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్లూరి రాములు, రాష్ట్ర కార్యదర్శులు వరకాల యాదగిరి, కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, హెల్త్ కమిటీ కన్వీనర్ ఏ.రాజేష్, HUJ అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్‌లు ఉన్నారు.

**త్వరలో ఉన్నత స్థాయి సమావేశం : మంత్రి దామోదర రాజనరసింహా**

ఆరోగ్య పథకం విషయంలో జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఆరోగ్య పథకాన్ని పటిష్టంగా అమలుచేసే విషయంలో త్వరలో శాఖా పరంగా ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించి చర్చిస్తామని టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి దామోదర రాజనరసింహా హామీ ఇచ్చారు. ఈ పథకాన్ని ట్రస్ట్ ద్వారనైనా, థర్డ్ పార్టీ ఏజెన్సీల ద్వారనైనా నిర్వహించేందుకు ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అధికారులతో సమావేశమై, తదుపరి జర్నలిస్టు, ఉద్యోగ సంఘాల బాధ్యులతో సమావేశం నిర్వహిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

5

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 22, అక్టోబర్ 2024

**విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో సోమవారం జరిగిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.**





































6

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖మంగళవారం 22, అక్టోబర్ 2024‖

## మనది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం

- అర్ధవీడు మండలంలో రూ.1.25 కోట్ల అంతర్గత సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు,మహానాడు:** రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగిస్తున్నది మాటల ప్రభుత్వం కాదని, ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చే చేతల ప్రభుత్వమని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. పల్లె పండుగ ప్రగతికి అండగా పంచాయతీ వారోత్సవాలలో భాగంగా అర్ధవీడు మండలంలో రూ. 1.25 కోట్ల రూపాయల అంతర్గత సీసీ రోడ్లకు వారు శంకుస్థాపన చేశారు.

మొహిద్దీన్ పురం గ్రామంలో రూ.35 లక్షలు, అర్ధవీడు గ్రామంలో రూ. 50 లక్షలు, పాపినేనిపల్లె గ్రామంలో రూ. 60 లక్షల రూపాయలతో ప్రారంభించనున్న అంతర్గత సీసీ రోడ్లకు శంకుస్థాపన స్థాపనలు చేసి గ్రామాల్లో శిలాఫలకాలను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ



సుబ్బారెడ్డి, ఎంపీడీఓ నరసయ్య, మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.









## అతిసార బాధితులకు అండగా ఉంటాం

- రోగులకు పరామర్శ, వారి ఆరోగ్య స్థితిపై పవన్ ఆరా!
- ఆయా కుటుంబాల్లో చదువుకునే పిల్లలుంటే నేనే బాధ్యత తీసుకుంటా...
- నీటి కాలుష్యం నివారించేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది
- గుర్ల ప్రజలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భరోసా

**గుర్ల, మహానాడు:** విజయనగరం జిల్లా గుర్ల మండలం, గుర్ల గ్రామంలో కలుషిత నీటి ప్రభావంతో అతిసారం బారినపడి ఇటీవల మృతి చెందినవారి కుటుంబాలను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సోమవారం పరామర్శించారు. అంతకు ముందు గుర్ల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారిని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితులను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గుర్ల గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్ద బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అతిసార ఘటనపై విచారం వ్యక్తం చేస్తూ, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలబడుతుందని భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబ సభ్యుల్లో చదువుకునే పిల్లలు ఉంటే వారి విద్య బాధ్యతలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఏడుగురు మృతి చెందడం విచారకరమని, పలువురు ఆసుపత్రి పాలు కావడం ఆవేదన కలిగించిందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

గ్రామంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో కూడా మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా, నీటి కాలుష్యం నివారించేలా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని చెప్పారు. బాధితులు చెప్పిన విషయాలను ఓపికగా విన్న పవన్ కల్యాణ్ సమస్యలను తీర్చేలా పని చేస్తామని భరోసా ఇచ్చారు. శుద్ధి చేసిన మంచినీరు ప్రతి కుటుంబానికి అందేలా జల జీవన్ మిషన్ పథకాన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకునేలా ప్రణాళిక సిద్ధం అవుతుందని తెలిపారు.



## జొన్నాడ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులపై ఎమ్మెల్యే సమీక్ష

- జాతీయ రహదారిపై ప్రయాణికుల ఇక్కట్లు తీర్చాలని అధికారులకు ఆదేశాలు
- గుత్తేదారులపై అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే
- బాధితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన హైవే సిబ్బందిపై ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆగ్రహం

**కొత్తపేట,మహానాడు:** నియోజకవర్గంలోని ఆలమూరు మండలం జొన్నాడ వద్ద నిర్మాణం చేపట్టిన ఫ్లై ఓవర్ పనులుపై జాతీయ రహదారి అధికారులతో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సమీక్ష నిర్వహించారు.

ఫ్లై ఓవర్ వద్ద ఏర్పాటు చేసిన రాష్ట్ర తెలుగురైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ,తెలుగు యువత జిల్లా అధ్యక్షులు చిలువూరి సతీష్ రాజు పాల్గొన్న ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు జాప్యం లేకుండా పూర్తి చేయాలని,ఈ నిర్మాణానికి ఇరు వైపులా రోడ్డు గోతులమయం అవ్వడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.

సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రయాణికుల ఇక్కట్లు తక్షణం తీర్చాలని ఆదేశించారు. ఫ్లై ఓవర్ నిర్మాణం జాప్యానికి కారణాలు తెలుసుకున్న ఆయన గుత్తేదారు సంస్థ పట్ల అసహనం వ్యక్తంచేశారు. అవసరమైతే యాజమాన్యంతో నేరుగా మాట్లాడతానని ఇచ్చిన సమయానికి వచ్చే మార్చి నాటికి పనులు మాత్రం పూర్తి చేయాలని ఆదేశించారు.



అనంతరం హైవే అధికారులతో కలసి రావులపాలెం మీదుగా టోల్ గేట్ వరకు రహదారిని పరిశీలించారు. రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా చేపట్టిన సర్వీస్ రోడ్డుకు ఆటంకాలు లేకుండా చూస్తామని ఆ రోడ్డును పూర్తి చేయాలని సూచించారు. రావులపాలెం బస్ స్టేషన్ వద్ద డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే అరటి మార్కెట్ చిన్నపాటి వర్షానికి మునుగుతుందని సమస్యను పరిష్కరించేందుకు డ్రైనేజీ ఏర్పాటు చేయాలని హైవే అధికారులను ఆదేశించారు.

కక్ష సాధించే విధంగా కొంత మంది వ్యాపారుల దుకాణాల వద్ద బోర్డులను తొలగించడం తగదని హెచ్చరించారు. తరచూ విభేదాలకు నెలవుగా మారిన టోల్ గేట్ సిబ్బంది తీరుపై అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే ప్రతీ టోల్ గేట్ వద్ద ప్రోటోకాల్ వాహనాలకు ప్రత్యేక మార్గం ఉన్నట్టే ఇక్కడ కూడా ఏర్పాటు చేయాలని హైవే అధికారులకు సూచించారు.

### హైవే సిబ్బందిపై ఎమ్మెల్యే ఆగ్రహం

రావులపాలెం అరటి మార్కెట్ వద్ద చిరు వ్యాపారులను ఇబ్బందులు పెడుతున్నారని తమ గోడును విన్నవించుకుంటున్న బాధితులపై హైవే సిబ్బంది దురుసుగా మాట్లాడటంతో ఎమ్మెల్యే కలుగజేసుకుని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజా ప్రతినిధులు,,ఉద్యోగులు ప్రజా సేవకులని వారి సమస్యను పరిష్కరించాలే తప్ప వారిపై దురుసుగా ప్రవర్తించడం తగదని హైవే సిబ్బందిని ఎమ్మెల్యే సత్యానందరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో గుత్తుల పట్టాభి రామయ్య,అయినవిల్లి సత్తిబాబు గౌడ్,కాస సాగర్,మైగపుల గురవయ్య నాయుడు,గొడవర్తి బాబీ, తాడి శ్రీనివాస్ రెడ్డి,నల్లబాబు, చింతలపూడి శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.

## చేత కాకపోతే పదవులు వీడండి

- బాలకృష్ణ షో లో సీఎం, షూటింగ్స్‌లో పవన్‌కళ్యాణ్
- టీవీ ప్రోగ్రామ్ రికార్డింగ్ కోసం హైదరాబాద్‌కు బాబు
- సీఎం, డిప్యూటీ సీఎం, హెచ్‌ఎంకు మాజీ మంత్రి ఆర్‌కె రోజా సవాల్



**నగరి,మహానాడు:** రాష్ట్రంలోని బాలికలు, మహిళల మాన ప్రాణాలకు రక్షణ కల్పించలేని దుస్థితిలో ఉన్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోమ్ మంత్రి అనిత.. తమ పదవులకు రాజీనామా చేసి రాజకీయాల నుంచి వైదొలగాలని మాజీ మంత్రి ఆర్‌కె రోజా సవాల్ చేశారు.

రియాల్టీషోలు, షూటింగ్స్ చేసుకుంటూ ఎంజాయ్ చేయాలనుకుంటే, రాజకీయాల్లో ఉండటం ఎందుకని ప్రశ్నించారు. రాష్ట్రంలో నాలుగు నెలల్లో బాలికలు, మహిళలపై దాదాపు 120 దాడులు, అత్యాచారాలు, హత్యలు జరిగాయంటే, వారి రక్షణ ఏ స్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవాలని రోజా అన్నారు.

కూటమి ప్రభుత్వం మహిళల రక్షణలో ఘోరంగా వైఫల్యం చెందిందని ధ్వజమెత్తారు. బద్వేలులో యువతిపై అత్యాచారం చేసి దారుణంగా తగలబెట్టడంతో పాటు, తెనాలిలో యువతిపై యువకుడి దాడి, అత్యాచారంతో ఆ యువతి బ్రెయన్‌డెడ్ అయి ఆస్పత్రిలో చికిత్స పొందుతుంటే, పట్టించుకోని సీఎం స్పెషల్ ఫ్లైట్‌లో హైదరాబాద్ వెళ్లి, తన బావమరిది, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ టీవీ షో రికార్డింగ్‌లో పాల్గొనడం అమానవీయతకు పరాకాష్ట అని అభివర్ణించారు.

మహిళలపై దాడులు, అత్యాచారాలు చేసిన వాళ్ల కాళ్లు, చేతులు విరగ్గొడతామని ఎన్నికల ముందు బీరాలు పలికిన డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఇప్పుడు ఎక్కడ ఉన్నారని రోజా ప్రశ్నించారు. చంద్రబాబు, లోకేష్‌కు ఆడపిల్లలు లేకపోయినా, డిప్యూటీ సీఎం, హోం మంత్రికి ఆడపిల్లలు ఉన్నందున కనీసం మనస్సాక్షితో ఆలోచించాలని ఆమె హితవు పలికారు. రాష్ట్రంలో వరుసగా దాడులు, అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నా, పాలకులు పట్టించుకోకపోవడంతోనే నేరస్తుల్లో ఏ మాత్రం భయం, బెరుకు లేకుండా పోయి, ఈ ఘటనలన్నీ చోటు చేసుకుంటున్నాయని రోజా స్పష్టం చేశారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని మండిపడిన ఆమె, టీడీపీ ఆఫీసుపై ఏదో జరిగిందని సీఐడీ దర్యాప్తు చేయిస్తోన్న ప్రభుత్వం, మహిళలపై ఇన్ని దారుణాలు జరిగినా సరే ఒక్క కేసులోనైనా సరే విచారణకు ఆదేశించ లేదని నిలదీశారు.

రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థను కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు వాడుతున్నారు తప్ప, శాంతిభద్రతల రక్షణ కోసం కాదని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, దిశ చట్టాన్ని కేంద్రంతో ఆమోదింపచేసి, అమలు చేయాలని మాజీ మంత్రి కోరారు. అదే విధంగా మహిళా పోలీస్ స్టేషన్లు పునరుద్ధరించాలని సూచించారు. బాలికలు, మహిళల రక్షణపై ప్రభుత్వం ఇకనైనా శ్రద్ధ చూపకపోతే, ఊర్కోబోమని, ప్రజలతో తగిన బుద్ధి చెప్పిస్తామని రోజా హెచ్చరించారు.

## రాష్ట్రంలో గాడి తప్పిన పరిపాలన

- మహిళలు, బాలికలకు రక్షణ కరవు
- వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు



**తాడేపల్లి,మహానాడు:** రాష్ట్రంలో పరిపాలన పూర్తిగా గాడి తప్పిం దని, మహిళలు, బాలికలకు రక్షణ లేకుండా పోయిందని వైయస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్య క్షుడు, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు ఆక్షేపించారు. ప్రతీకారం తీర్చుకోవడానికే ప్రజలు అధికారం ఇచ్చారనే తీరుతో ప్రభుత్వం పని చేస్తున్నట్లు ఉందని ఆయన తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుంటే.. ప్రజలకు భరోసా కల్పించాల్సిన సీఎం చంద్ర బాబు కనీసం పరిస్థితిని సమీక్షించడం లేదని విమర్శించారు.

శాంతి భద్రతల విషయంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్న మాజీ ఎమ్మెల్యే.. అరాచకాలను సీఎం చంద్రబాబు అదుపు చేయడం లేదని, మహిళలపై దాడులను అస్సలు పట్టించుకోవడం లేదని, ఇప్పుడు దిశ యాప్ ఉండి ఉంటే, ఇన్ని ఘటనలు జరిగేవి కావని స్పష్టం చేశారు. రాజకీయంగా కక్ష సాధింపునకు, తప్పుడు కేసుల నమోదుకు పోలీసులను వాడుకుంటు న్నారని, తప్పుడు వాంగ్మూలాలు ఇప్పించి, వాటితో వైయస్సార్‌సీపీ నాయకులను వేధిస్తున్నా రని తెలిపారు. ప్రతీ కారేచ్చతో వైయస్సార్‌సీపీ దళిత నాయకులపైనా కేసులు నమోదు చేస్తున్నారని చెప్పారు.

హోం మంత్రికి సెల్ఫీల మీద ఉన్న శ్రద్ధ మహిళా రక్షణ మీద లేదన్న సుధాకర్ బాబు, తాజాగా బద్వేలు ఘటనలో బాలిక చేతిలో దిశ యాప్ ఉండుంటే ఆమె ప్రాణాలు పోయేవి కావని తేల్చి చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఈ నాలుగు నెలల్లో మహి ళలు, బాలికలపై జరిగిన అనేక దాడులు, అత్యాచార ఘటనలకు దిశ యాప్ వంటి నియంత్రించే వ్యవస్థ లేకపోవడమే కారణమని స్పష్టం చేశారు.

ఈ నాలుగు నెలల్లో మహిళలు, బాలికలపై అత్యాచారాలు, హత్యలకు సంబంధించి 74 ఘటనలు చోటు చేసుకున్నాయన్న ఆయన, కనీసం ఒక్క కేసులో అయినా శిక్ష పడి ఉంటే, ఇన్ని ఘటనలు జరిగేవి కావని అభిప్రాయ పడ్డారు.

## పోలీసు అమరవీరులకు జోహార్లు



పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా రామగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక పోలీస్ అధికారులు, నాయకులతో కలసి పోలీసు అమరవీరులకు నివాళులు అర్పించే కార్యక్రమంలో పాల్గొన్న రాప్తాడు శాసనసభ్యురాలు శ్రీమతి పరిటాల సునీతమ్మ

## బెజవాడలో.. నేడు డ్రోన్ షో... 5 చోట్ల భారీ తెరలు!

- అమరావతి డ్రోన్ సమ్మిట్‌కు విస్తృత ఏర్పాట్లు
- 300 మంది సిబ్బంది అధికారులు నిమగ్నం
- 10 మంది డిప్యూటీ కలెక్టర్లకు ప్రత్యేక బాధ్యతలు
- డ్రోన్ కార్పొరేషన్ ఎండీ దినేష్ కుమార్ నిరంతర పర్యవేక్షణ

**అమరావతి, మహానాడు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న అమరావతి డ్రోన్ సమ్మిట్ -2024కు సంబంధించి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. పున్నమీ ఘాట్ వద్ద 22వ తేదీ సాయంత్రం అయిదు వేలకు పైగా డ్రోన్లతో మెగా షో నిర్వహిస్తు న్నారు. ఈ డ్రోన్ షోని ప్రజలందరూ విస్తృతంగా తిలకించడానికి వీలుగా విజయవాడ నగరంలో విస్తృత ఏర్పాట్లు చేశారు. నగరంలో ఐదు ప్రాంతాల్లో భారీ డిజిటల్ తెరలు ఏర్పాటు చేసి ప్రజలు ఈ షోని తిలకించి ఆస్వాదించేలా ఏర్పాట్లు చేశామని డ్రోన్ కార్పొరేషన్ ఎండీ కె.దినేష్ కుమార్ చెప్పారు. విజయవాడ నగరంలో బెంజిసర్కిల్, రామవరప్పాడు రింగు, వారధి, బస్టాండు, ప్రకాశం బ్యారేజీల వద్ద ఈ డిజిటల్ తెరలు ఏర్పాటు చేసి ఈ డ్రోన్ షోని ప్రత్యక్ష ప్రసారం చేస్తు న్నామని చెప్పారు. ప్రజలందరూ ఈ షోని తిలకించాలని, పున్నమీ ఘాట్‌లో కూడా ప్రజలు ఈ షోని ప్రత్యక్షంగా తిలకించవచ్చని తెలిపారు.

### ఏర్పాట్లలో నిమగ్నమైన యంత్రాంగం

అమరావతి డ్రోన్ సమ్మిట్ విజయవంతం చేయడానికి అధికార యంత్రాంగం రేయింబవళ్లు కృషి చేస్తోంది. 22-23వ తేదీల్లో నిర్వహించే ఈ కార్యక్రమా



నికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్, ఏపీ డ్రోన్ కార్పొరేష్ ఎండీ కె. దినేష్ కుమార్‌లు ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. మంగళగిరి సీకే కన్వెన్షన్ లో 22వ తేదీ ఉదయం అమరావతి డ్రోన్ సమ్మిట్ ను ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తారు. ఈ సదస్సుకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహననాయుడు, ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన శాఖ మంత్రి బీసీ జనార్దనరెడ్డిలు కూడా పాల్గొంటారు. అదే రోజు సాయంత్రం పున్నమీ ఘాట్‌లో పెద్ద ఎత్తున డ్రోన్ షో, క్రాకర్ షో, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ ఏర్పాట్లను చేయడంలో అధికార యంత్రంగా తలమునకలైంది. 10 మంది డిప్యూటీ కలెక్టర్లకు ఈ ఏర్పాట్లకు సంబంధించి ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. దాదాపు 300 మంది అధికారులు, సిబ్బంది రేయింబవల్లు శ్రమించి ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రజలందరూ ఈ డ్రోన్ షోను తిలకించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలిన ఏపీ డ్రోరన్ కార్పొరేషన్ ఎండీ కె. దినేష్ కుమార్ కోరారు.



## ముగిసిన పల్లె పండగ

- ఇక ప్రగతి పనులు చేపట్టడమే
- చివరి రోజున ఊరూరా సందడి
- పల్లె ప్రగతికి కూటమి ప్రభుత్వ ధ్యేయం
- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ,మహానాడు:** పల్లె ప్రగతికి కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య అన్నారు. పల్లె పండుగలో భాగంగా మండలంలోని అడవి రావులపాడు రూ.20 లక్షలు, లింగాలపాడులో రూ.25 లక్షలు, తక్కెళ్ళపాడు గ్రామంలో రూ.20 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ఊరూరా.. వేడుకగా జరిగిన పల్లె పండగ వారోత్సవాలు ముగిశాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు వారం రోజులపాటు కార్యక్రమాన్ని నిర్వహించిందన్నారు . నియోజకవర్గంలోని అన్ని పంచాయతీల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు శ్రీకారం చుట్టారన్నారు.

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో పెద్దఎత్తున సిమెంటు రహదారులు, కాలువలు, నల్లకంకర రోడ్డు డ్రెయిన్ల నిర్మాణాలు, ఉద్యాన, వ్యవసాయ కుంటలు, గోకులాలు, ప్రహరీలు తదితర పనులకు భారీగా ప్రభుత్వం నిధులు కేటాయించిందన్నారు.

గ్రామ పంచాయతీల పరిధిలో గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం శంకుస్థాపనలు, భూమి పూజలు జోరుగా పండగ వాతావరణంలో నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 22, అక్టోబర్ 2024 ||








శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గం.. మడకశిర మండలం ఎం.రంగాపురం, మరియు అయ్యవారిపల్లి, గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొని సీసీ రోడ్లకు భూమి పూజ చేసిన మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి



ద్వారక తిరుమలలో స్వామి వారిని దర్శించుకున్న జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

# రాష్ట్రాలతో కాదు... దేశాలతోనే మాకు పోటీ!

- పరిశ్రమదారులకు అనువుగా టైలర్ మేడ్ పాలసీ రూపకల్పన
- 20లక్షల ఉద్యోగాల కల్పనలో ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాలదే కీలకపాత్ర
- ఐసీఈఏ సమావేశంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్



న్యూఢిల్లీ,మహానాడు:

ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో కేవలం ఇతర రాష్ట్రాలతో మాత్రమే కాకుండా, ఇతర దేశాలతో కూడా తాము పోటీపడుతున్నట్టు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఇండియన్ సెల్యులర్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసీఈఏ) ప్రతినిధులతో మంత్రి లోకేష్ సోమవారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి ఐసిఈఎ చైర్మన్ పంకజ్ మహీంద్ర అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్‌ను ఎలక్ట్రానిక్స్ హబ్‌గా మార్చడానికి చేపడుతున్న చర్యలు, రాష్ట్రంలో నెలకొన్న అనుకూలతలపై పరిశ్రమదారులకు మంత్రి లోకేష్ విశదీకరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... దేశంలో పేరెన్నిగన్న



పరిశ్రమదారులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుచేశామని, తరచూ వారితో సమావేశమై పరిశ్రమదారులకు ఎదురయ్యే విధానపరమైన సమస్యలు, సవాళ్లను అధిగమించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో రాబోయే అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు సాధించడంలో ఐటి, ఎలక్ట్రానిక్ రంగాలు కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమదారుల కోసం టైలర్ మేడ్ పాలసీలను రూపొందిస్తామని అన్నారు.

## ఏపీలో ఇండస్ట్రీ ఫ్రెండ్లీ విధానాల అమలు

ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు దేశంలోనే అత్యంత సులభతరమైన ఇండస్ట్రీ ఫ్రెండ్లీ పాలసీలను అమలు చేస్తోంది. అన్నిరకాల పరిశ్రమలకు అనువైన ఎకో సిస్టమ్ ఏర్పాటుచేస్తున్నాం. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే నినాదంతో మేము ముందుకు సాగుతున్నాం.

4వసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న చంద్రబాబు నాయుడు దూరదృష్టి గల నాయకత్వంలో అభివృద్ధి దిశగా ఏపీ వేగంగా ముందుకు సాగుతోంది. పరిశ్రమలకు వేగవంతమైన అనుమతుల కోసం ఈడీబీని పునరుద్ధరించాం, సరైన ప్రాతిపాదనలతో వచ్చే వారికి తగిన ప్రోత్సాహకాలను అందించడానికి సిద్ధంగా ఉన్నాం. ఆంధ్రప్రదేశ్‌ను ఇన్నోవేషన్, టెక్నాలజీ, ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ పవర్‌హౌస్‌గా మార్చడంపై దృష్టి సారించాం. ముఖ్యంగా విశాఖపట్నాన్ని ఐటి పవర్ హౌస్‌గా, అంతర్జాతీయ ఎఐ రాజధానిగా తీర్చిదిద్దడానికి కృతనిశ్చయంతో ఉన్నాం. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధికి ఎఐ, ఎమర్జింగ్ టెక్నాలజీస్ యూనివర్సిటీ, డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

## తిరుపతిని ఎలక్ట్రానిక్స్ హబ్ గా తీర్చిదిద్దుతాం

తిరుపతిని ఎలక్ట్రానిక్స్ హబ్‌గా మార్చడానికి పరిశ్రమదారులు సహకారాన్ని కోరుతున్నాం. ఇప్పటికే ప్రపంచంలో పేరెన్నిగన్న డిక్సన్, డైకిన్, టీసీఎల్ కంపెనీలు తమ యూనిట్లను ఏర్పాటు చేశాయి. అనంతపురంలో కియా మోటార్స్ ఇప్పటికే పనిచేస్తోంది, అనంతపురం, కర్నూలు జిల్లాలను ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ, ఈవీ కీలక కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. అమెరికాలో వాషింగ్టన్ మాదిరిగా ఏపీ పరిపాలన కేంద్రం అమరావతిని తీర్చిదిద్దడంపై మా ప్రభుత్వం దృష్టిసారించినట్లు మంత్రి లోకేష్ చెప్పారు. ఈ సందర్భంగా పరిశ్రమదారులు మాట్లాడుతూ... భారత్ లో మొబైల్ తయారీరంగ అభివృద్ధికి గల అవకాశాలు, అందులో పీఎల్ఐ పాత్రపై గణాంకాలతో వివరించారు. దేశవ్యాప్తంగా ఏసీ తయారీ క్లస్టర్లను ఏర్పాటు చేయాల్సి ఉందని, వాటి అవసరం పెరుగుతోందని చెప్పారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో మహిళా శ్రామికశక్తి పాత్ర, ప్రాథమిక సమస్యలను కూడా మంత్రికి తెలిపారు. అన్నివిధాలా అనువైన వాతావరణంతో వ్యూహాత్మక పెట్టుబడి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగుతోంది. ఏపీ అభివృద్ధికి మీ వంతు, సహాయ, సహకారాలు అందించాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు.



# ఉదయం, సాయంత్రం వేళలలో.. బస్సులు ఏర్పాటు చేసేలా చర్యలు

- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

రామచంద్రపురం,

రామచంద్రపురం నుంచి చుట్టుపక్కల గ్రామాలకు విద్యార్థుల సౌకర్యార్థం ఉదయం సాయంత్రం వేళలలో బస్సులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. సోమవారం రామచంద్రపురం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో రామచంద్రపురం నుంచి ఇచ్ఛాపురం వయా విశాఖపట్నం వెళ్లే మూడు 40 సీట్లు గల అల్ట్రా డీలక్స్ బస్సులను ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రయాణికుల సౌకర్యార్థం రామచంద్రపురం నుంచి ఇచ్ఛాపురం వరకు మూడు 40 సీట్లు గల ఆర్టీసీ బస్సులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ బస్సులు ఉదయం, సాయంత్రం వేళలో రామచంద్రపురం నుంచి బయలుదేరుతాయన్నారు. రామచంద్రపురం నుంచి భద్రాచలం కి ఆర్టీసీ బస్సులు నడపాలని ప్రజల నుంచి అర్జీలు వస్తున్నాయని.. సంబంధిత విషయాన్ని ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి బస్సు సర్వీసును ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

చుట్టుపక్కల గ్రామాల నుంచి రామచంద్రపురం వచ్చి చదువుకుంటున్న విద్యార్థులు రాత్రి సమయాలలో బస్సులు, ఆటోలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి వచ్చిన నేపథ్యంలో అతి త్వరలో వి ఎస్ ఎం కాలేజీ నుంచి చుట్టుపక్కల గ్రామాలకు బస్సులు నడిచేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులకు తెలిపారు. రాబోయే రోజుల్లో రామచంద్రపురం నుంచి సుదూర ప్రాంతాలకు మరిన్ని బస్సు సర్వీసులు ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో డిపిటిఓ శ్రీనివాసరావు, డి ఎంభాస్కర్,విజిలెన్స్ అధికారి రామారావు, ఏఎంఎఫ్ రవిబాబు, రామచంద్రపురం డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు







# పేదల స్థలాలపై వైసీపీ నేతల కన్ను!

- దొంగ పత్రాలు సృష్టించి భూముల కబ్జా
- వైసీపీ భూ బకాసురల నుండి తమ స్థలాలు విడిపించాలంటూ బాధితుల మొర
- పరిశీలించి పరిష్కరించేలా అధికారులకు 'గ్రీవెన్స్' ఆదేశం

మంగళగిరి, మహానాడు:

తమ స్థలంపై అప్పటి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణ, అతని తమ్ముడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డిల కన్నుపడి తమను బెదిరించి తప్పుడు కేసులు బనాయించి.. తమకు భూమి అమ్మిన వారితోనే మాచర్ల సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో దొంగ రిజిస్ట్రేషన్ చేయించి తమ భూమిని కొట్టేశారని.. దీనిపై విచారణ చేపట్టి తమకు న్యాయం చేసి తమ భూమిని తమకు ఇప్పించాలని ఓ బాధితుడు గ్రీవెన్స్‌లో మొరపెట్టుకున్నాడు. తెలుగుదేశం పార్టీ(టీడీపీ) ఇక్కడి కేంద్ర కార్యాలయంలో సోమవారం ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమం జరిగింది. మంత్రి కొలుసు పార్థసారథి, నేతలు వైకుంఠం ప్రభాకర్ చౌదరి, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, తెలుగునాడు అంగన్వాడీ డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత, అన్నాబత్తుల జయలక్ష్మి పాల్గొని, అర్జీలను స్వీకరించారు.

- అప్పటి వైసీపీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి, అతని సోదరుడు చంద్రశేఖర్ రెడ్డిలు, వారి అనుచరులు అక్రమంగా తన భూమిని కొట్టేసి అమ్ముకున్నారని.. కోర్టు నుండి స్టేఆర్డర్ తెచ్చినా వారి దౌర్జన్యాలకు నాడు అడ్డు అదుపు లేకుండా పోయిందని.. వారిని కఠినంగా శిక్షించి తన భూమిని తనకు అప్పగించాలని టీడీపీ స్టేట్ లీగల్ సెక్రటరీ పి.లక్ష్మన్న గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేశారు.
- మాజీ ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష, అతని తమ్ముడు అహ్మద్ బాష, అల్లావుద్దీన్, షంషీర్, జమీల్, అబ్దుల్, ఖాదర్, గయాజ్ హనిదుద్దీన్‌లు పేదలమైన తమ భూము లకు దొంగపత్రాలు సృష్టించి అక్రమంగా భూములను కబ్జా చేశారని.. భూమి కబ్జాపై వెళ్లి అడిగితే దౌర్జన్యం చేస్తున్నారని.. అధికారులకు పలుమార్లు అర్జీలు పెట్టు కున్న పట్టించుకోలేదని.. తమకు న్యాయం చేసి ఆదుకోవాలని కడప జిల్లా కడపకు చెందిన వి.శోభారాణి విజ్ఞప్తి చేశారు.
- వైసీపీ నేతలు ఎం.అశోక్, వి.విజయ్ కుమార్‌లు చీకట్లో తమ ఇంటికి 15 మంది రౌడీలను తీసుకు వచ్చి క్రికెట్ బ్యాట్‌లతో తమను కొట్టి.. మహిళను అని కూడా చూడ కుండా తనను పొత్తికడుపులో తన్నుతూ.. చంపుతామని బెదిరించి ఖాళీ రిజిస్టర్ బాండ్ పేపర్లపై సంతకాలు చేయించుకున్నారని.. అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని విచారించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అనంతపురానికి చెందిన ఎం.పద్మజ వేడుకున్నారు.
- ఎమ్మార్వో, వైసీపీ నేతలు కుమ్మక్కై.. కోర్టు విచారణలో ఉన్న తమ అక్రమ ఆన్ లైన్ చేసుకున్నారని.. అక్రమ ఆన్ లైన్ చేసిన ఎమ్మార్వోపై చర్యలు తీసుకుని తమ భూమి తమకు ఇప్పించాలని ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం రాజంపల్లికి చెందిన ఓర్సు అల్లూరమ్మ విజ్ఞప్తి చేశారు.
- తన ఇంటి డోర్ నెంబర్‌ను వైసీపీ మహిళా నాయకురాలు సంపూర్ణ పార్వతి కొట్టేసి తమకు వేరొక డోర్ నెంబర్ కేటాయించి బలవంతంగా ఆ డోర్ నెంబర్‌పై పన్ను కట్టాలని బెదిరిస్తున్నారని.. దీనిపై అధికారుల వద్దకు వెళితే పట్టించుకోలేదని. తమ ఇంటి డోర్ నెంబర్ తమకు ఉండేలా చూడాలని గుంటూరు జిల్లా తాడేపల్లి మహానాడుకు చెందిన అబ్దుల్ ముజీద్ ఆవేదన వ్యక్తం చేశారు.
- ఇచ్చిన డబ్బులు తమకు తిరిగి ఇవ్వమని అడుగుతుంటే లేటర్‌లో తమపేరు రాసి చనిపోతామని తన మేనకోడలు కిలారి వసంతి ఇబ్బంది పెడుతుందని.. తమకు రావా ల్సిన ఎనిమిది లక్షల 50 వేలను ఇప్పించాలని తెనాలి మండలం బుర్రిపాలెం గ్రామానికి చెందిన కిలారి పిచ్చయ్య విజ్ఞప్తి చేశారు.
- కర్నూలు జిల్లా పత్తికొండకు చెందిన పలువురు రజకులు విజ్ఞప్తి చేస్తూ.. 2018లో మంజూరు అయిన దోబీ ఘాట్ కు డబ్బులు ఇంకా రాలేదని ఆ డబ్బులు ఇప్పించి ఆదుకోవాలని వారు వేడుకున్నారు.
- రాష్ట్ర జిల్లా స్థాయి మీడియా అక్రిడిటేషన్ కమిటీలో సభ్యులుగా నేషనల్ యాక్టీవ్ రిపోర్టర్ అసోసియేషన్ కు చెందిన వారికి ప్రాతినిధ్యం కల్పించాలని ఆ శాఖ మంత్రికి వారు విజ్ఞప్తి చేశారు.
- బాపట్ల జిల్లా బాపట్ల మండలానికి చెందిన వీరయ్య విజ్ఞప్తి తమ గ్రామంలో 2013 నుండి 2018 వరకు అభివృద్ధి పనులు చేసినట్టు ఆ బిల్లులు నేటికి రాలేదని బిల్లులు ఇప్పించి ఆదుకోవాలని నేతలకు విజ్ఞప్తి చేశారు.
- ఏలూరు జల్లా నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలో వెంకన్న చెరువు నందు చేపల పెంపకం వల్ల చెరువులో ఉన్న మంచినీరు కలుషితం అవుతుందని చెరువునందు చేపల పెంపకాన్ని నిలుపుదల చేయాలని పలువురు గ్రీవెన్స్ లో విన్నవించారు.
- భూ తగాదాలు, ఆస్తి తగాదాలను పరిష్కరించాలని అర్జీదారులు పోటెత్తివచ్చి అర్జీలు ఇచ్చారు.. ఇల్లు మంజూరు, రేషన్ కార్డ్, పింఛన్ సమస్యలను వెంటనే పరిష్క రించాలని కొందరు విన్నవించుకున్నారు. సీఎం ఆర్ఎఫ్ సాయం కోసం పలువురు బిల్లులు అందించి అభ్యర్థించారు. గత ప్రభుత్వంలో తమపై పెట్టిన అక్రమ కేసులు తొలగించాలని టీడీపీ సానుకూల పరులు వేడుకున్నారు. అలాగే వివిధ సమస్యలపై అనేక మంది తమ అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరారు.





# తెలంగాణను బద్నాం చేయకండి.. చంపకండి

- దక్షిణాది రాష్ట్రాల్లో అప్పులపై వడ్డీ అత్యంత తక్కువ కడుతున్నది తెలంగాణే
- మాజీ ఎంపీ బి.వినోద్ కుమార్

హైదరాబాద్,మహానాడు:

సీఎం రేవంత్ ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో ఆర్థిక అంశాలపై మాట్లాడారు. ఆర్థిక శాఖ పై సచివాలయంలో సమీక్ష చేసినపుడు సీఎంఒక రకంగా, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ కార్యక్రమంలో మరో రకంగా మాట్లాడారు. రాష్ట్రానికి మద్యం ఆదాయం మినహా అన్నిటిలో తగ్గింది. సీఎం రాష్ట్ర ఆదాయం తగ్గుదల విషయంలో ఉన్నట్టు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి.

రాష్ట్రానికి ఆదాయం ఎందుకు తగ్గిందని సీఎం లోతుగా సమీక్ష చేయడం లేదు. రేవంత్ పదినెలల్లో ఏ వర్గంలో విశ్వాసం నమ్మకం కలిగించలేకపోయారు.. అందుకే ఆదాయం తగ్గింది. హైడ్రా కూల్చివేతల ప్రభావం రియల్ ఎస్టేట్ రంగం పై పడింది. రాష్ట్రానికి పెట్టుబడులు రావడం లేదు. ఎకానమీలో డబ్బులు పంప్ చేయడం అనేది ప్రధానమైన విషయం ..కేసీఆర్ అదే చేశారు.

కరోనా సమయం లోనూ కేసీఆర్ రైతుబంధు డబ్బులు ఇచ్చారు. కరోనా తర్వాత ఆర్థికంగా రాష్ట్రం వీ షేప్ లో కోలుకుంది. రేవంత్ పాలన లో జీరో షేప్ గా మారింది. తెలంగాణ జి ఎస్ డి పి ని వన్ ట్రిలియన్ ఎకానమీగా మారుస్తా అని రేవంత్ అంటున్నారు. ముంబై మహానగరం ఎకానమీ 300 బిలియన్ డాలర్లే. హైదరాబాద్ ఎకానమీ ని 600 బిలియన్ల డాలర్ల కు రేవంత్ చేరుస్తా అంటున్నారు ..కానీ పాలన తీరు అలా లేదు.

కేసీఆర్ 200 బిలియన్ డాలర్ల స్థాయికి అంటే 16 లక్షల కోట్ల స్థాయికి తీసుకెళ్లారు. కేసీఆర్ ఓ విజన్ తో వ్యవహరించడంలో అది సాధ్యపడింది కేసీఆర్ హయంలో అప్పుల విషయంలో ప్రతి రోజూ రేవంత్ తప్పులు ప్రచారం



చేస్తున్నారు. కేసీఆర్ అప్పులు చేసినా ఆస్తులు నిర్మించారు. లక్ష కోట్ల లోపే ఖర్చు చేసి కాళేశ్వరం తో కేసీఆర్ లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చారు.

రేవంత్ ముప్పై కిలోమీటర్ల మూసికి లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తున్నాడు. పదినెలలైనా రేవంత్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బలోపేతానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదు..సొంత గడ్డపై కేసీఆర్‌కు ప్రేమ ఉండబట్టే ఆర్థిక పరిస్థితి ని బలోపేతం చేసే చర్యలు తీసుకున్నారు. జీవో 29 పై సుప్రీం కోర్టు బంతిని హై కోర్టు కే చేర్చింది.

రిజర్వేషన్లపై రేవంత్ ప్రభుత్వానికి రాజ్యాంగ స్ఫూర్తి కొరవడింది. ఓపెన్ కేటగిరీ లో గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షను 1:50 కాకుండా 1:65 రాస్తున్నారు. పాత సాంప్రదాయాలకు రాష్ట్ర ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చింది. ప్రెస్‌మీట్‌లో బీఆర్ఎస్ నేతలు పల్లె రవికుమార్, రాజారాం యాదవ్, సి.కళ్యాణ్, కీర్తిలత పాల్గొన్నారు.

# మూసిపై పూటకో మాట చెబుతున్న సిఎం రేవంత్ రెడ్డి

- ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌పై మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్

హైదరాబాద్,మహానాడు:

ముఖ్యమంత్రి గారూ..మూసీ పరివాహక అభివృద్ధి కోసం 5 ఏళ్లలో లక్షా 50వేల కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేసినట్లు జులై 20వ తేదీన ప్రకటించారు.

సెప్టెంబర్ 6న మీ చేతుల మీదుగా విడుదల చేసిన 'తెలంగాణ గ్రోత్ స్టోరీ ద రోడ్ టు వన్ ట్రిలియన్ డాలర్ ఎకానమీ' విజన్ డాక్యుమెంట్ లోనూ.. లక్షా 50వేల కోట్లు అంటే సుమారు 18 బిలియన్ల డాలర్లతో 5ఏళ్లలో మూసీ రివర్ ఫ్రంట్ రీడెవలప్మెంట్ కొరకు ఖర్చు చేస్తున్నట్లుగా పేర్కొన్నారు. మొన్న ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ లక్షా 50వేల కోట్లు ఎవరన్నారంటూ ఆవేశంతో ఊగిపోయారు. పూటకో తీరుగా మాట్లాడుతున్న మిమ్మల్ని చూసి ఊసరవెల్లి కూడా సిగ్గు పడుతుంది. బిడ్డ పుట్టక ముందే కుల్ల కుట్టినట్లు



డీపీఆర్ లేకుండా లక్షా 50వేల కోట్లు ఖర్చవుతాయని చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వాలకే చెల్లుతుంది. మూసీ రిజువినేషన్ అండ్ రివర్ ఫ్రంట్ పేరుతో ప్రజాధనం లూఠీ చేయాలనే మీ కుట్రలను బట్టబయలు చేస్తం. మీ నిరంకుశ విధానాలను అడుగడుగునా ఎండగడతాం. తెలంగాణ ప్రజల తరుపున నిలదీస్తం.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 22, అక్టోబర్ 2024 ||

## 50 రోజులు గడిచినా వరద బాధితులకు
# ఇంకా అందని సహాయం

- అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోని ప్రభుత్వం
- ఈనెల 23వ తేదీన అజిత్ సింగ్ నగర్ ఎమ్మార్వో కార్యాలయం వద్ద వరద బాధితుల ఆందోళనకు పిలుపు
- ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు



**విజయవాడ,మహానాడు:** అజిత్ సింగ్ నగర్, పాయకాపురం, శాంతినగర్ ఇతర ప్రాంతాల్లో బాబురావు, సిపిఎం నాయకులు పర్యటించారు. బాధితులను కలుసుకొని మాట్లాడారు. పలు సభలలో ప్రసంగించారు. సహాయం ఇంకా అంద లేదని, సమాధానం చెప్పే నాథుడు కరువయ్యారని బాధితులు నేతలు వద్ద గగ్గోలు పెట్టారు. బాధితులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు ఈ విధంగా ఉన్నాయి.

పలువురికి నయా పైసా సహాయం అందలేదు. కొందరికి గ్రౌండ్ ఫ్లోర్ లో ఉండగా పై అంతస్తులో ఉన్నట్లు 25 వేల రూ" బదులు పదివేల రూపాయలు మాత్రమే ఇచ్చారు కొన్ని కుటుంబాలలో వాహనాలకు మూడువేల రూపాయలు జమ అయినా, ఇంటికి 25 వేలు ఇవ్వలేదు. తోపుడు బళ్ళు, చిరు వ్యాపారులకు అత్యధిక మందికి చిల్లు గవ్వ ఇవ్వలేదు ,ట్రేడ్ లైసెన్స్ ఉండాలని నిబంధనలు పెడుతున్నారు. కొన్ని ఆటోలకు సహాయం అందక, రిపేర్లు చేయించుకోలేక 50 రోజులుగా ఆటోలు ఇళ్ల వద్దే ఉంచుకున్నారు. ఫైనాన్సర్లకు బళ్ళు అప్పగిస్తున్నారు

అప్పులు చేసి కార్లు కొని, సొంతంగా కిరాయికి తిప్పుకుంటుండగా, వరదలో మునిగిన వారికి ప్యాకేజీ ప్రకటించలేదు. కొందరికి అర్హుల జాబితాలో పేర్లు కనపడుతున్నాయి. కానీ ఏ బ్యాంకు లోను డబ్బు జమ కాలేదు.సచివాలయాలు, ఎమ్మార్వో కార్యాలయం, కలెక్టర్ కార్యాలయం, శాసనసభ్యుడు ఆఫీసు చుట్టూ అనేక రోజుల నుండి తిరుగుతున్నా సమాధానం చెప్పే నాథుడు కరువయ్యారు.

ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ..... వరద హెచ్చరికలు చేయటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యింది. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల బాధితులు నిండా మునిగిపోయారు. ఏ వస్తువులు మిగల్లేదు. ప్రతి ఒక్క బాదితుడికి సహాయం చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించి, 50 రోజులు గడిచినా ఇంకా వేలాది మందికి సహాయం అందకపోవటంశోచనీయం.

ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు చేసిన ఎన్యూమరేషన్ తప్పుల తడకగా ఉంది. ఎన్నికల సందర్భంగా ఓట్లకు అర్హులైన వారు, వరద సందర్భంలో సహాయానికి అనర్హులుగా ప్రకటించడం గర్హనీయం. బాధితుల సమస్యలను పరిష్కరించాల్సిన శాసనసభ్యులు, ప్రజా ప్రతి నిధులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటు.

నేతలు మద్యం,ఇసుక సిండికేట్లలో బిజీగా ఉన్నారు. బాధితులు గోడు పట్టించుకునే తీరిక వారికి లేదు. దాతలు 500 కోట్ల విరాళాలు ఇచ్చినా బాధితులకు సహాయం అందించడంలో మీనమేషాలు లెక్కించడం తగదు. కేంద్రం 7500 కోట్ల రూ" వరద సహాయం ఇవ్వవలసి ఉన్నా ఇవ్వలేదు. రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా అడగదు.

సహాయం అందలేదని బాధితులు పెట్టుకున్న దరఖాస్తులపై ప్రభుత్వం స్పందించాలి. సమాధానం చెప్పాలి, సహాయం అందించాలి. వరద బాధితులకు అందరికీ సహాయం అందించే విషయంపై ముఖ్యమంత్రి ప్రత్యక్ష జోక్యం చేసుకోవాలి.వరదల సందర్భంలో హడావిడి చేసిన మంత్రులు, ఉన్నతాధికారులు నేడు ఎందుకు మౌనం వహిస్తున్నారు పదేపదే దరఖాస్తులు పెట్టినా, పట్టించుకోనందున బాధితులు ఆందోళన చేయడం తప్ప మరో మార్గం లేకుండా పోయింది.

పాదయాత్ర కార్యక్రమాల్లో సిపిఎం నేతలు బి రమణ రావు, సిహెచ్ శ్రీనివాస్, నిజాముద్దీన్, అరుణ, విజయ, శివ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీయే ... మహిళల పక్షపాత ప్రభుత్వం

- దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

**దర్శి, మహానాడు:** ఏపీలో మహిళల పక్షపాతి ప్రభుత్వం ఉంది అని అంటే అది కేవలం ఎన్డీయే కూటమి ప్రభుత్వం అని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఈ మేరకు ఆమె సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

టీడీపీ ఆవిర్భావం నుండి మహిళలకు పెద్దపీట వేస్తోందని, అన్న నందమూరి తారక రామారావు మహిళల కు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని, చట్ట సభలో చోటు కల్పించారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలో భాగంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్‌లను ఉచితంగా ఇవ్వబోతున్నారన్నారు. గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి అప్పుల ఊబిలో నెట్టివేసిన కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తన పరిపాలనదక్షతో ప్రజల మీద భారాలు వేయకుండా ప్రభుత్వాన్ని నడుపుతున్నారన్నారు. ఈ మహాశక్తి పథకం వలన ప్రభుత్వానికి సంవత్సరానికి మూడు వేల కోట్ల రూపాయల ఆర్థిక భారం పడుతుందని అయినా కూడా దానిని లెక్క చేయకుండా ఇచ్చిన హామీకి కట్టుబడి దీపావళి నుండి ఈ పథకాన్ని అమలు చేయబోతున్నామన్నారు. ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులని ప్రామాణికంగా తీసుకుంటే సుమారు 1.40 లక్షల మంది లబ్ధిదారులకు మేలు



చేకురుతున్నదన్నారు. ఎన్డీఏ ప్రభుత్వానికి తాను ధన్య వాదాలు తెలుపుకుంటు న్నట్టు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు.

# డయేరియా మరణాలకు ప్రభుత్వానిదే బాధ్యత

- మృతి చెందిన 16 మందికి వెంటనే ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి
- బాధిత గ్రామాలను తక్షణమే రెడ్ జోన్‌గా ప్రకటించాలి
- డయేరియా మృతులపై ప్రభుత్వం గందరగోళ లెక్కలు
- జిల్లా కలెక్టర్ లెక్క ఒక్కరు కాగా, చంద్రబాబు లెక్క 8 మంది
- 10 మంది చనిపోయారని పవన్‌కళ్యాణ్ అంటున్నారు
- ఎందుకీ గందరగోళం? ఎందుకింత అస్పష్టత?
- పాలన చేతకాక, అధికారులపై పట్టు లేకనేనా ఇదంతా?
- గుర్ల పర్యటనకు వచ్చిన పవన్ రుషికొండ ఎందుకెళ్లారు?
- రుషికొండ భవనాలకు, డయేరియా వ్యాప్తికి ఏం సంబంధం?
- డైవర్షన్ పాలిటిక్స్ కోసమే పవన్‌కళ్యాణ్ ఆరోపణలు
- రుషికొండ నిర్మాణాలపై మీకు అనుమానాలు ఉన్నాయా?
- ఉంటే నిరభ్యరంతంగా విచారణ చేయించుకోవచ్చు
- మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ

**విశాఖపట్నం,మహానాడు:** విజయనగరం జిల్లా గుర్ల మండలంలో డయేరియా మరణాలకు ప్రభుత్వ నిర్లక్ష్యం, మానవ తప్పిదమే కారణమని, దీనికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని శాసన మండలి విపక్ష నేత, బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. డయేరియాతో మృతి చెందిన 16 మందికి వెంటనే ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, బాధిత గ్రామాలను తక్షణమే రెడ్ జోన్‌గా ప్రకటించి, యుద్ధ ప్రాతిపదికన పరిస్థితులన్నీ చక్కదిద్దాలని ఆయన డిమాండ్ చేశారు.

డయేరియా మృతులపై ప్రభుత్వం గందరగోళ లెక్కలు చెబుతోందన్న మండలి విపక్షనేత, మరణాల సంఖ్యతో సీఎం, డిప్యూటీ సీఎం రాజకీయాలు చేస్తున్నారని ఆక్షేపించారు. జిల్లా కలెక్టర్ లెక్క మేరకు ఒక్కరు చనిపోగా, చంద్రబాబు లెక్క 8 మంది అని, పవన్‌కళ్యాణ్ లెక్క 10 మంది అని తెలిపారు. ఎందుకీ గందరగోళం? ఎందుకింత అస్పష్టత? అన్న బొత్స, పాలన చేతకాక, అధికారులపై పట్టు లేకనేనా? అని నిలదీశారు.

గుర్ల పర్యటనకు వచ్చిన డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, రుషికొండ ఎందుకెళ్లారని.. రుషికొండ భవనాలకు, డయేరియా వ్యాప్తికి ఏమిటి సంబంధం అని మండలి విపక్షనేత ప్రశ్నించారు. డైవర్షన్ పాలిటిక్స్ కోసమే పవన్‌కళ్యాణ్ ఆరోపణలు చేస్తున్నారని, రుషికొండ నిర్మాణాలపై అనుమానాలు ఉంటే, నిరభ్యరంతంగా విచారణ చేయించుకోవచ్చని స్పష్టం చేశారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై షర్మిల అసత్య ఆరోపణలు చేస్తున్నారన్న బొత్స, నాడు ఆ మొత్తం పిల్లల తల్లుల ఖాతాల్లో వేసేందుకు (డీబీటీ) ప్రభుత్వం సిద్ధమైతే, కోడ్ పేరుతో కోర్టును ఆశ్రయించింది ఇప్పటి పాలకులే అన్న విషయం షర్మిలకు తెలియదా? అని చురకలంటించారు.

గుర్ల మండంలో కలుషిత నీటి సరఫరాకు కూటమి ప్రభుత్వం



రకరకాల కారణాలు చెబుతోందన్న మండలి విపక్షనేత.. 15వ ఆర్థిక సంఘం నిధులు ఖర్చు చేయక నిర్వహణ లోపం అని ఒకసారి, ఫిల్టర్ పాయింట్స్ మార్చలేదని మరోసారి చెబుతూ, ఆ మరణాలపైనా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని గుర్తు చేశారు. డయేరియా వ్యాప్తి చెందిన ఆ ఏడెనిమిది గ్రామాల్లో వెంటనే ట్యాంకర్లతో మంచినీరు సరఫరా చేయ దంతో పాటు, మెడికల్ క్యాంప్‌లు నిర్వహించి పరిస్థితులు చక్కదిద్దాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఈ తరహా ఘటనలు తలెత్తకుండా ఏ చర్యలు తీసుకోబోతున్నారో సీఎం చెప్పాలని కోరారు. డబ్బుల వసూళ్లకు కక్కుర్తిపడి నీటి సరఫరా పర్యవేక్షణను పూర్తిగా వదిలేశారన్న మండలి విపక్షనేత.. కూటమి నేతలు, అధికారులు వస్తే, నాలుగు నెలలుగా అక్కడి దారుణస్థితిని చూపిస్తానని సవాల్ చేశారు.

డయేరియా మరణాలపై తాము ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే.. పవన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ, ఈరోజు రుషికొండలో పర్యటించి, అక్కడి భవనాల కోసం రూ.500 కోట్లు ఖర్చు చేశామంటూ విమర్శిస్తున్నారని బొత్స గుర్తు చేశారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో వైయస్సార్ సీఎంగా ఉన్నప్పుడే, హైదరాబాద్‌లో సీఎం ఇల్లు, క్యాంప్ ఆఫీస్ నిర్మిస్తే, ఆ తర్వాత వచ్చిన వారు అక్కడి నుంచే పాలించారని ప్రస్తావించారు. అదే తరహాలో విశాఖ రుషికొండపై గత ప్రభుత్వ హయాంలో సీఎం క్యాంప్ ఆఫీస్ నిర్మిస్తే తప్పేమిటని బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు.

## జగన్ రెడ్డి గంజాయే వల్లే
# ఆడబిడ్డలపై అత్యాచారాలు, దాడులు!

- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

**మంగళగిరి, మహానాడు:** రాష్ట్రంలో ఆడబిడ్డలకు రక్షణ లేదు, శాంతి బద్రతలు క్షీణించినవి అని పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి గగ్గోలు పెడుతున్నారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఆడబిడ్డల రక్షణ గురించి మాట్లాడుతున్న జగన్ రెడ్డికి అసలు శాంతిభద్రతల గురించి మాట్లాడే నైతిక అర్హత ఉందా. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో మహిళలపై 2 లక్షల నేరాలు జరిగితే నోరు మెదపకుండా ఇప్పుడు చంద్రబాబు నాయుడుని వేలెత్తి చూపుతున్నారని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఇక్కడి పార్టీ పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. ఎన్‌సీఆర్‌బీ గణాంకాల ప్రకారం ఒక్క 2022లోనే మహిళలపై 25,503 నేరాలు జరిగాయి. జాతీయ స్థాయిలో మహిళలపై నేరాల రేటు 66.4% కాగా, ఏపీలో జగన్ పాలనలో 96.2% నమోదయ్యాయని తెలిపారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...

తన అయిదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో వెనకపడేసిన జగన్ రెడ్డి గంజాయి, డ్రగ్స్, విషపూరిత మద్యంతో యువతను సైకోలుగా మార్చారు. ఆఫ్గనిస్తాన్ నుంచి వచ్చిన హెరాయిన్, బ్రెజిల్ నుంచి వచ్చిన మాదకద్రవ్యాల కంటైనర్ పట్టుబడడం, దీని వెనుక జగన్ బినామీ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఉన్నాడనేది జగమెరిగిన సత్యం. డ్రగ్స్, గంజాయితో యువత భవితను నిర్వీర్యం చేసిన జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడుని ఆడిపోసుకోవడం దుర్మార్గం. జగన్మోహన్ రెడ్డి



పెంచి పోషించిన గంజాయి, డ్రగ్స్, నాసిరకం మద్యంతో మృగాళ్ళుగా మారిన మగాళ్ల వల్ల 2027 మంది మహిళలు హత్యకు, వేల మంది మహిళలు అత్యాచారాలకు గురయితే ఒక్క నాడూ స్పందించలేదు. ఇప్పుడు విసిటింగ్ ప్రొఫెసర్ లా బెంగుళూరు నుంచి ఆంధ్రాకు వస్తూ చంద్రబాబుని విమర్శించటం సిగ్గు చేటు. మీ హయాంలో ఒక్కసారయినా ప్రెస్ మీట్ పెట్టి మహిళలకు అండగా ఉంటామని చెప్పావా జగన్ రెడ్డి? పిన్నమ్మ తాళి తెంచిన నేరస్తుల్ని కాపాడుతున్న సైకో జగన్ ఆడబిడ్డలకు ఏం అండగా ఉంటారు?

## జగన్.. నీటిశుద్ధి ఫిల్టర్ బెడ్లను
# మార్చిన పాపాన పోలేదు

- 10 బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.లక్ష చొప్పన సాయం
- మంచినీటి సరఫరాపై గత ప్రభుత్వం అంతులేని అశ్రద్ధ
- ఆ నిర్లక్ష్యమే ఇప్పుడు కనిపిస్తోంది
- రుషికొండలో రాజభవనంతో నిధులు వృథా
- 15వ ఆర్థిక సంఘం నిధులను దారి మళ్ళించారు
- పంచాయతీలకు నిధులు లేక అభివృద్ధి మూలన పడింది
- గుర్ల ఘటనపై ప్రభుత్వం సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించింది
- ఆ నివేదిక ఆధారంగానే సర్కారు ఆదుకుంటుంది
- ప్రస్తుతానికి నా సొంత నిధులతో సాయం చేస్తున్నా...
- 'చంపావతి' పరివాహక ప్రాంతాల్లో బహిరంగ మలవిసర్జన అధికం
- దీంతో ఆ నది ప్రాంతం పూర్తిగా కలుషితం
- ఆ నీటినే మళ్లీ తాగాల్సిన పరిస్థితి
- ఈ సమస్యపై శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచిస్తున్నాం
- అవసరమైతే మోదీతో చర్చించి కేంద్రం సాయం తీసుకుంటాం
- జల జీవన్ మిషన్ నిధులు వినియోగించుకుంటాం
- ప్రతి సోర్సును సద్వినియోగం చేసుకుని పల్లెసీమలకు మంచినీరు అందిస్తాం
- 'గుర్ల' బాధితుల పరామర్శ అనంతరం మీడియాతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయనగరం, మహానాడు:** గుర్ల అతిసార ప్రభావిత బాధితులను పరామర్శా నంతరం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విజయ నగరం జిల్లా కలెక్టరేట్లో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే.. గత ప్రభుత్వంలో పంచాయతీలకు నిధులు కాదు కదా... కనీసం మంచినీటి సరఫరా విషయంలో శుద్ధి చేసే బెడ్లను కూడా మార్చలేదు. నిధులు లేక అధికారులు ఏమీ చేయలేక నిరుత్సాహంలో ఉండిపోయారు. రూ.600 కోట్లు వెచ్చించి రుషికొండలో రాజభవనం కట్టుకున్నారు గాని ఆ డబ్బుతో పేద ప్రజలకు మంచినీరు అందించేందుకు ఫిల్టర్ బెడ్లను మార్చాలన్న ఆలోచన అప్పటి పాలకులకు రాలేదు. మేం పూర్తిస్థాయిలో ప్రజా అవసరాలే పరమావధిగా వారికి ఏం అవసరమో పూర్తిస్థాయిలో ఆలోచించి తగిన నిర్ణయాలు తీసుకుంటాం.

గత ప్రభుత్వం మీద తప్పులు తోసేయాలని ఇది చెప్పడం లేదు. మేం పూర్తిస్థాయి బాధ్యతగా ఉంటాం అని చెబుతున్నాం. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను సరిదిద్దడానికే మాకు చాలా సమయం పడుతోంది. పాలన విషయాలు తప్పించుకోవాలని



మేం భావించడం లేదు. కచ్చితంగా దీనిపై బాధ్యత తీసుకుంటాం. గత ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులను పూర్తిగా దారి మళ్లిస్తే, పంచాయతీలకు నిధులు లేక నిర్వహణ లేక మూలన పడ్డాయి. దీంతో పారిశుద్ధ సమస్యలతో పాటు మంచినీటి సమస్యలు పంచాయతీలను చుట్టుముడుతు న్నాయి. అప్పటి పాపాలు ఇప్పుడు ప్రజలను పూర్తి స్థాయిలో చుట్టుపడుతున్నాయి.

గుర్ల అతిసారం ఘటనపై ప్రభుత్వం సీనియర్ ఐఏఎస్ అధికారి విజయానంద్ ని విచారణ అధికారిగా నియమించింది. అసలు అతిసారానికి గల కారణాలు ఏమిటో పూర్తిస్థాయిలో నివేదిక వచ్చిన తర్వాత ప్రభుత్వం తరఫు నుంచి బాధితులకు తగిన నష్టపరిహారం అందిస్తాం. ప్రస్తుతం నా సొంత నిధుల నుంచి బాధిత పది మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున అందిస్తాను. మృతుల పిల్లల విద్యకు తగిన భరోసా ఇస్తాం. చంపావతి నది పంపింగ్ ప్రాజెక్టును పరిశీలిం చాను. అక్కడ నుంచి సుమారు 29 గ్రామాలకు మంచి నీరు సరఫరా అవుతోంది. ఇతర గ్రామాల్లో ఏమాత్రం మంచినీరు సరఫరా లోపాలు లేవు గాని గుర్ల గ్రామానికి వెళ్లే పైపులైను మధ్యలో ఒత్తిడి వల్ల కలుషిత నీరు కలిసి ఈ పరిస్థితి వచ్చినట్టు ప్రాథమికంగా అధికారులు గుర్తించారు.

ముఖ్యంగా చంపావతి నది పరివాహక ప్రాంతాల్లో బహిరంగ మలవిసర్జన చాలా అధికంగా ఉన్నట్టు దృష్టికి వచ్చింది. దీంతోపాటు నది ప్రాంతం పూర్తిగా కలుషితం అయిపోతోంది. చెత్తాచెదారాన్ని నది ఒడ్డున పడేయడంతో నీరంతా కలుషితం అయి ఆ నీటినే మళ్లీ తాగాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనిపై శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచిస్తున్నాం. మంచినీటి చెరువులు కుంటలు, ఇతర మంచినీటి అవసరాలకు వినియోగించే పాయింట్లను సుందరంగా తీర్చిదిద్ది, అక్కడ ఏమాత్రం అపరిశు భ్రత లేకుండా చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలో ఉన్న పంచాయతీల్లో ముఖ్యంగా మంచినీటి అవసరాలకు సంబంధించి పనులపై దృష్టిపెడతాం. దీనికి ఒక పక్కా ప్రణాళికతో ఇటు రాష్ట్ర ప్రభుత్వం నిధులు అవసరమైతే కేంద్ర ప్రభుత్వం నిధులను తీసుకువచ్చేలా ప్రధాని నరేంద్ర మోడీతో మాట్లాడుతాను.

గుర్ల ఘటన చాలా బాధాకరం. గ్రామాల్లో మంచినీటి వ్యవస్థను పూర్తిస్థాయిలో ఆధునికరించేందుకు జల జీవన్ మిషన్ నిధులను వినియోగించుకుంటాం. ఈనెల 18వ తేదీన జలజీవన్ మిషన్ పనులకు సంబంధించి రూ. 580 కోట్లు నిధులు విడుదలయ్యాయి. ఆ నిధులను పూర్తిస్థాయిలో వినియోగిస్తే మరిన్ని నిధులు వచ్చేందుకు అవకాశం ఉంది. ప్రతి సోర్సును వినియోగించుకొని పూర్తిస్థాయిలో గ్రామాలకు మంచినీరు అందించేలా తగిన చర్యలు తీసుకుంటాం

సమావేశంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, ఎమ్మెల్యేలు కళా వెంకటరావు, లోకం నాగ మాధవి, అదితి గజపతిరాజు, కోళ్ల లలిత కుమారి, నిమ్మక జయకృష్ణ, బోనెల విజయ్ చంద్ర, ఈశ్వరరావు, జిల్లా కలెక్టర్ అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.



హిందూపురం పట్టణం ముద్దిరెడ్డిపల్లిలో సోమవారం అండర్ -17 రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను శాసన సభ్యుడు నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి ప్రారంభించారు. అలాగే, హిందూపురం నియోజకవర్గ చిలమత్తూరు మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు కంప్యూటర్స్, ప్రింటర్ జిరాక్స్ మెషిన్, సీఎస్ఆర్ ఫండ్స్ నుండి చిలమత్తూరు హైస్కూల్‌కు 5 కంప్యూటర్ లు, జిరాక్స్ మెషిన్, సౌండ్ సిస్టంను వసుంధర దేవి పంపిణీ చేశారు.









జనం గుండె చప్పుడు
# మహానాడు
09
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || మంగళవారం 22, అక్టోబర్ 2024

## "రాజా సాబ్" మోస్ట్ అవేటెడ్ అప్‌డేట్ రిలీజ్



రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి రూపొందిస్తున్న క్రేజీ మూవీ "రాజా సాబ్" నుంచి రెబల్ ఫ్యాన్స్ ఎదురుచూస్తున్న అప్‌డేట్ వచ్చేసింది. ఈ నెల 23వ తేదీన ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమా నుంచి అప్‌డేట్ ఇస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. "రాజా సాబ్" సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ లో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హారర్ జానర్ లో "రాజా సాబ్" సినిమాను దర్శకుడు మారుతి రూపొందిస్తుండటంతో ఈ సినిమా మీద అందరిలో క్యూరియాసిటీ ఏర్పడుతోంది. "రాజా సాబ్" అప్డేట్ అనౌన్స్ మెంట్ సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్ లో ప్రభాస్ అల్ట్రా స్టైలిష్ గా కనిపిస్తున్నారు. "రాజా సాబ్" సినిమాలో ప్రభాస్ లుక్, మేకోవర్ చాలా కొత్తగా ఉండబోతోంది. సూపర్ హిట్ సినిమాలతో టాలీవుడ్ లో దూసుకెళ్తున్న ప్రెస్టీజియస్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ "రాజా సాబ్" సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో ఎక్కడా రాజీపడకుండా గ్రాండ్ గా ప్రొడ్యూస్ చేస్తోంది. "రాజా సాబ్" సినిమా తమ సంస్థలో ఒక బెంచ్ మార్క్ మూవీగా మిగిలిపోయేలా నిర్మిస్తోంది.



## 'పొట్టేల్'లో చాలా స్ట్రాంగ్ క్యారెక్టర్ చేశాను: అనన్య నాగళ్ల

యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్ లో సాహిత్ మోతూ?రి డైరెక్ట్ చేస్తున్నరూరల్ యాక్షన్ డ్రామా 'పొట్టేల్'. ఈ చిత్రంలో అజయ్ పవర్ ఫుల్ రోల్ పోషిస్తున్నారు. నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్‌పై సురేష్ కుమార్ సడిగే ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కు స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేశాయి. శేఖర్ చంద్ర అందించిన సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. 'పొట్టేల్' అక్టోబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అనన్య నాగళ్ల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు. ఈ ప్రాజెక్ట్ గురించి మొదట నిర్మాత నిశాంక్ గా కాల్ చేసి చెప్పారు. తర్వాత డైరెక్టర్ సాహిత్ కథ చెప్పారు. కథ చాలా బావుంది. అయితే ఇంతకుముందు మదర్ గా ఒక వెబ్ సిరిస్ చేశాను. మళ్ళీ మదర్ అంటే సిమిలర్ అవుతుందేమో అనుకున్నాను. అయితే ఇందులో చదువు అనే పాయింట్ చాలా నచ్చింది. ఇంత మంచి కాన్సెప్ట్, కథలో ఎలా అయిన పార్ట్ కావాలని చేశాను. చేసిన తర్వాత తెలిసింది, ఆ సిరిస్ లో చేసిన రోల్ కి ఇందులో రోల్ కి కంప్లీట్ డిఫరెన్స్ వుంది. ఎక్కడా పోలిక లేదు. ఇందులో నా క్యారెక్టర్ చాలా ఇంట్రస్టింగ్ గా వుంటుంది. ట్రైలర్ లో ఎక్కువ రివిల్ చేయలేదు. సినిమాలో అందరూ సర్ ప్రైజ్ అవుతారు. ఇందులో నా క్యారెక్టర్ పేరు బుజ్జమ్మ. ఇప్పటివరకూ మల్లేశం అనన్య, వకీల్ సాబ్ అనన్య అనే పిలుస్తుంటారు. ఈ సినిమా తర్వాత బుజ్జమ్మ అనన్య అని పిలుస్తారు. అంత ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుంది. ఈ క్యారెక్టర్ ని డైరెక్టర్ గారు చెప్పినట్లుగా చేశాను. ఇందులో నాది చాలా స్ట్రాంగ్ రోల్. ఇందులో పొట్టలో తన్నే సీన్ ఒకటి వుంది. ఆ సీన్ ఎలా వస్తుందో అని మొదట కాస్త కంగారు పడ్డాను. అయితే అజయ్ చాలా సీనియర్. ఆయన ఎక్స్ పీరియన్స్ తో చాలా కంఫర్ట్ బుల్ గా చేశారు. అజయ్ వెరీ డౌన్ టు ఎర్త్ పర్సన్. ఆయనలాంటి ఎక్స్పీరియన్స్ యాక్టర్ ఉండటంవల్ల ఈ ఆ సీన్ అంత కంఫర్టబుల్ గా వచ్చింది. ఈ సినిమాలో ఆయన క్యారెక్టర్ ఒక మేజర్ హైలట్ గా వుంటుంది.



## "ఝాన్సీ ఐపీఎస్" ట్రైలర్ లాంచ్

లక్ష్మీ రాయ్ ప్రధాన పాత్రలో గురుప్రసాద్ దర్శకత్వంలో తమిళ, కన్నడ భాషలలో విడుదలై ఘన విజయాన్ని సాధించిన "ఝాన్సీ ఐపీఎస్" చిత్రం ట్రైలర్ లాంచ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రముఖ హీరో సుమన్ చేతుల మీదుగా ట్రైలర్ విడుదల చేసారు. ఈ చిత్రం తెలుగు హక్కులు ఆర్ కె ఫిలిమ్స్ అధినేత డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా హీరో సుమన్ మాట్లాడుతూ.. లక్ష్మీ రాయ్ ఎంతో టాలెంటెడ్ ఆర్టిస్ట్. ట్రైలర్ చూశాను. ఫైట్స్ ఆదరగొట్టారు. తమిళ, కన్నడ భాషల్లో ఈ చిత్రం సూపర్ హిట్ అయ్యింది. ఇలాంటి చిత్రాలకు మంచి థియేటర్స్ దొరకాలి. ఈ చిత్రం తెలుగులో కూడా ఘన విజయం సాధించి నిర్మాత రామకృష్ణ గౌడ్ కి మంచి పేరు, డబ్బు రావాలని కోరుకుంటున్నాను అన్నారు. తెలుగు నిర్మాతల మండలి సెక్రెటరీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.. విజయశాంతి నటించిన కర్తవ్యం, ఇలాంటి సినిమాలకు ఇన్స్పిరేషన్. ప్రతిఘటన చిత్రం ఎలాంటి విజయాన్ని సాధించిందో, ఈ "ఝాన్సీ ఐపీఎస్" చిత్రం కూడా ఘన విజయాన్ని సాధించాలని కోరుతున్నాను అన్నారు.

## ఇదం జగత్ కూడా అందరిని కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుంది: దర్శకుడు కోమల్ ఆర్.భరద్వాజ్

ఇటీవల తమ ప్రమోషన్ కంటెంట్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న చిత్రం రహస్యం ఇదం జగత్. సైన్స్ ఫిక్షన్ అండ్ మైథాలాజికల్ థ్రిల్లర్స్‌గా రూపొందుతోంది. మన పురాణాలు, ఇతిహాసాల గురించి... శ్రీచక్రం గురించి చర్చిస్తూ ఓ కొత్త అనుభూతిని కలిగించడానికి రాబోతున్న చిత్రం రహస్యం ఇదం జగత్. నవంబరు 8న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. రాకేష్ గలేబి, స్రవంతి పత్తిపాటి, మానస వీణ, భార్గవ్ గోపీనాథం ముఖ్యతారలుగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని సింగిల్ సెల్ యూనివర్శ్ ప్రొడక్షన్ పతాకంపై కోమల్ ఆర్ భరద్వాజ్ దర్శకత్వంలో పద్మ రావినూతుల, హిరణ్య రావినూతుల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ చిత్రం టీజర్‌ను అమెరికాలోని డల్లాస్‌లో విడుదల చేశారు. ఆ టీజర్‌కు అందరి నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో దర్శకుడు కోమల్ ఆర్.భరద్వాజ్ మాట్లాడుతూ సైన్స్ ఫిక్షన్‌కు మైథాలాజికల్ అంశాలు జోడించి నేటి తరం ప్రేక్షకులను మెప్పు పొందే విధంగా ఈ చిత్రాన్ని రూపొందించాం. తప్పకుండా ఈ చిత్రం ప్రేక్షకులకు సరికొత్త ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని నమ్మకంగా చెప్పగలను. ఆడియన్స్ ఇంట్రెస్ట్ కలిగించే అంశాలతో పాటు స్టనింగ్ వుండే విజువల్స్ కూడా ఈ చిత్రంలో వుంటాయి. ఈ సినిమా గ్లింప్స్, టీజర్ చూసి అందరూ అభినందిస్తున్నారు. శ్రీ చక్రం ప్రేరణతో ఈ కథను తయారుచేశాను. చాలా ఎఫర్ట్ పెట్టి తీశాం. ఫిల్మ్ స్కూల్ నేపథ్యం నాది. అప్పుడే చాలా అవార్డుల అందుకున్నాను. కల్కి, హనుమాన్, కార్తికేయలా ఇది మైథలాజికల్ సినిమా ' అన్నారు.



## 'మజాకా' క్రూషియల్ వైజాగ్ షెడ్యూల్ ప్రారంభం



పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తాసహ నిర్మాత. ఈ మాస్ ఎక్స్‌ప్లోజివ్ ఎంటర్‌టైనర్ న్యూ షూటింగ్ షెడ్యూల్ వైజాగ్‌లో ప్రారంభమైంది. 20 రోజుల లెన్తీ షెడ్యూల్‌లో, సందీప్ కిషన్, ఇతర ముఖ్యమైన తారాగణంపై కీలకమైన సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఈ చిత్రాన్ని సంక్రాంతికి విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నందున ప్రొడక్షన్ వర్క్స్ శరవేగంగా జరుగుతున్నాయి. సంక్రాంతి బుల్లోడు అవతార్‌లో సందీప్‌కిషన్‌ను ప్రజెంట్ చేసిన ఈ సినిమా ఫస్ట్‌లుక్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. పర్ఫెక్ట్ సంక్రాంతి సినిమాగా ప్రామిస్ చేసింది. ఈ మూవీలో రావు రమేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు.

## 'మట్కా' నుంచి పద్మగా సలోని ఫస్ట్ లుక్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మట్కా' నవంబర్ 14 న థియేటర్లలోకి రానుంది. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ టీజర్, ఫస్ట్ సింగిల్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. సినిమాలో ప్రతి పాత్రకు చాలా ప్రాముఖ్యత ఉంటుంది. సలోని క్యారెక్టర్ ని పద్మగా పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. సలోని చీరకట్టులో హుందాగా కనిపించారు. సాడ్ నెస్, స్ట్రెంత్ ని అద్భుతంగా బ్లెండ్ చేసిన ఈ పోస్టర్ సినిమాలో ఆమె క్యారెక్టర్ డెప్త్ తెలియజేస్తోంది. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్స్ గా నటిస్తున్నారు.



## 'బఘీర' రోరింగ్ ట్రైలర్



ఉగ్రమ్ ఫేమ్ రోరింగ్ స్టార్ శ్రీమురళి ఎక్సయిటింగ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బఘీర'తో అలరించబోతున్నారు. ప్రశాంత్ నీల్ ఈ చిత్రానికి కథ అందించారు. డాక్టర్ సూరి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిలింస్ బ్యానర్‌పై విజయ్ కిరగందూర్ నిర్మించిన ఈ మూవీ అక్టోబర్ 31న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. మూవీ థియేట్రికల్ ట్రైలర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. దేవుని అవతారాల గురించి తల్లి, ఆమె కొడుకు మధ్య సీరియస్ సంభాషణతో ట్రైలర్ ప్రారంభమైంది. అరాచకాలని అంతం చేయడానికి దేవుడు అనేక రూపాల్లో వస్తాడని, దేవుడి లానే కాదు రాక్షసడిలా కూడా రావచ్చని చెబుతుంది. నేరస్థులను నిర్మూలిస్తున్న మాస్క్ మ్యాన్ బఘీరని స్థానికులకు దేవుడి రూపంలో, పోలీసులు అతన్ని క్రిమినల్ గా చూస్తారు. ప్రశాంత్ నీల్ పవర్ ఫుల్ కథను రాశాడు, డాక్టర్ సూరి గ్రిప్పింగ్ నేరేషన్, ఇంపాక్ట్ఫుల్ సంభాషణలతో ప్రజెంట్ చేశాడు. శ్రీమురళి పోలీసు అధికారిగా, మాస్క్ మ్యాన్ బఘీరగా అద్భుతమైన పెర్ఫార్మెన్స్ తో ఆకట్టుకున్నారు. రుక్మిణి వసంత్ అతని లవ్ ఇంట్రస్ట్ గా కనిపించారు. ట్రైలర్‌లో ప్రకాష్ రాజ్, రంగాయణ రఘు, అచ్యుత్ కుమార్, గరుడ రామ్ వంటి ప్రముఖ నటులను కూడా పరిచయం చేశారు.



## మెకానిక్ రాకీ ఎడ్జ్ అఫ్ ది సీట్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది: విశ్వక్ సేన్

విశ్వక్ సేన్, రవితేజ ముళ్ళపూడి, రామ్ తాళ్లూరి, ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ 'మెకానిక్ రాకీ' యాక్షన్ ప్యాక్డ్ హ్యూమరస్ ట్రైలర్ 1.0 లాంచ్ మాస్ కా దాస్ విశ్వక్ సేన్ అప్ కమింగ్ మూవీ 'మెకానిక్ రాకీ' ఫస్ట్ గేర్, సాంగ్స్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. డెబ్యూటెంట్ రవితేజ ముళ్ళపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీని ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తాళ్లూరి నిర్మిస్తున్నారు. మేకర్స్ 'మెకానిక్ రాకీ' ట్రైలర్ 1.0 లాంచ్ చేశారు. శ్రీరాములు థియేటర్లో భారీగా హాజరైన అభిమానుల సమక్షంలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ట్రైలర్ మెయిన్ క్యారెక్టర్స్ పరిచయం చేస్తూ సినిమా యాక్షన్ ప్యాక్డ్ హ్యూమరస్ గా వుంటుందని ప్రామిస్ చేసింది. రాకీ చదువులో ఫెయిల్ అయిన తర్వాత, తన తండ్రి మెకానిక్ షాప్ ని టేకోవర్ చేసుకొని, లేడిస్ కోసం డ్రైవింగ్ స్కూల్‌ను ప్రారంభిస్తాడు. హీరోయిన్స్ పాత్రలు పోషించిన మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ లని ఫ్లర్ట్ చేస్తాడు. పవర్ ఫుల్ మ్యాన్ సునీల్ తో తలపడటం క్యురియాసిటీని పెంచింది. ట్రైలర్ లో యాక్షన్, హ్యూమర్, రొమాన్స్, మాస్ అన్నీ ఎలిమెంట్స్ అద్భుతంగా వున్నాయి. డైలాగులు ప్రేక్షకులను అలరించాయి. రవితేజ ముళ్ళపూడి తన డైరెక్షన్‌తో ఆకట్టుకున్నాడు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144